నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 9 జనవరి 2025 16 పేజీలు

# లేవీ లేదు.. గివి లేదు..



- అమ్ముకున్నాక మిగిలితే ఇస్తాం..
- టెండర్ బియ్యంగా చూపిస్తూ ఇతర రాష్ట్రాలకు అమ్మకాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రభుత్వానికి చెల్లించాల్సిన లెవీ బియ్యాన్ని టెండర్ బియ్యంగా చూపిస్తూ తమిళనాడు, ఇతర రాష్ట్రాలకు విచ్చలవిడిగా అధిక రేటుకు అమ్ముకుంటూ ప్రభుత్వ లేవీ పూర్తి చేయకుండా కన్నం పెడుతున్నారు జగిత్యాల లోని రైస్ మిల్లర్లు. 2023 24 సంవత్సరానికి గాను జిల్లావ్యాప్తంగా ఉన్న 70 రైస్ మిల్లుల నుండి నుండి ప్రభుత్వానికి లేవీ రూపంలో బియ్యం అందాల్సి ఉండగా ఆ ప్రక్రియ ఇప్పటివరకు పూర్తికాలేదు. రైస్ మిల్లర్లు తమకు మరింత గడువు కావాలంటూ అధికారులపై (మిగతా 2లో)

# మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపర మైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత (మిగతా 2లో)

## మహాశివరాత్రి

# ఆధ్యాత్మికతో నిర్వహించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- జాతర సమన్వయ సమావేశంలో అధికారులకు ఆదేశం

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆలయం ఓపెన్ స్లాబ్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు 3 రోజుల పాటు మహా శివ రాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయా శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అధికారులకు (మిగతా 2లో)



# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- స్వయంగా రక్తదానం చేసిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో





## దివ్యాంగులకు ప్రభుత్వం

# భరోసాగా ఉంటుంది

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- కలెక్టర్‌తో కలిసి దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

2లో

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



# లేవీ లేదు గివీ లేదు....



(మొదటి పేజీ తరువాయి)

ఒత్తిడి తెచ్చి సమయాన్ని పొంది ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ టెండర్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నామంటూ తమిళనాడు రాష్ట్రానికి దొడ్డు బియ్యం రైల్వే ద్వారా సరఫరా చేస్తూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. ఇదే క్రమంలో ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రం నుండి తమిళనాడు ప్రాంతానికి దాదాపు మూడు వందల లారీల బాయిల్డ్ దొడ్డు బియ్యం సరఫరా అయినట్లు సోషల్ మీడియాలో వార్త చెక్కర్లు కొడుతోంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన లేవీ బియ్యాన్ని ఇష్టారాజ్యంగా అమ్ముకుంటున్న మిల్లర్లు ప్రభుత్వ డెడ్ లైన్ ని ఖాతరు చేయక ుండా ఇతర రాష్ట్రాలకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తున్నారు. 2022 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని అమ్మేందుకు టెండర్లు పిలిచింది. ఇందులో టెండర్లు దక్కించుకున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యాపారులు జిల్లాలోని అనేక రైస్ మిల్లులలో టెండరు ధాన్యాన్ని నిల్వ చేయగా ఆ ధాన్యాన్ని ఇప్పట వరకు అక్కడి వ్యాపారులు తీసుకొని పోలేదని, ఆ ధాన్యానికి బదులు ఒక క్వింటాలకు 2030 రూపాయలు జిల్లాలోని రైస్ మిల్లర్లు వ్యాపారికి చెల్లించేలా ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం. కానీ ఆ ఒప్పందాన్ని అడ్డుపెట్టుకొని ఇక్కడి రైస్ మిల్లర్లు చాలామంది లేవి బియ్యాన్ని ప్రభుత్వానికి చెల్లించకుండా అధిక రేటుకు బియ్యాన్ని తమిళనాడుకు సరఫరా చేస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని పక్కనపెట్టి జిల్లావ్యాప్తంగా అక్రమ దందా కొనసాగిస్తు న్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా లేవీ చెల్లింపుకు సంబంధించి జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు గడువు పెంచుతూ బుజ్జగింపు ధోరణితో ఉండడంతో వారి అక్రమ వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోయిందని పలువురు రైస్ మిల్లర్లు ఆవేదన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్ల తీరు ఇలా ఉంటే నామమాత్రపు హెచ్చరికలతో కాలం వెళ్లదీస్తున్న అధికారులు అక్రమ దందా నిర్వహిస్తున్న రైస్ మిల్లర్లకు గడువు మీద గడువు ఇస్తూ వారి అక్రమ వ్యాపారానికి మద్దతు తెలుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీన్ని ఆసరాగా తీసుకుని వేలాది టన్నుల బియ్యాన్ని అధిక రేటుకు అమ్ముకుంటున్న రైస్ మిల్లర్లు, ఇప్పటికీ 2023 24 లెవీనీ పూర్తి చేయలేదు. ఇదిలా ఉండగా ఇలాంటి అక్రమ వ్యాపారానికి దూరంగా ఉంటున్న కొద్ది మంది రైస్ మిల్లర్లను యూనియన్ నాయకులు టార్గెట్ గ చేసుకొని తనిఖీల పేరుతో అధికారులతో వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇకనైనా టెండర్ పేరుతో బియ్యాన్ని అక్రమంగా అమ్ముకుంటున్న వ్యాపారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వం నిర్దేశించిన లేవీ లక్ష్యాన్ని పూర్తి చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభు త్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళల కు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందు బాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ redco ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్య ంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యా ప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తిం చాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బం దులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచి ంచారు. ప్రధానమంత్రి pm kusum పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. Tg redco పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్లు పాల్గొ న్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందు కుగాను జిల్లాలో 20 ఎకరాలను గుర్తించినట్టు తెలిపారు. చిగురుమామిడి మండలం లోని ఉల్లంపల్లి చిగురుమామిడి, కొండాపూర్, సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లిలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిని గుర్తించినట్లు తెలిపారు. ఇదేవిధంగా అన్ని మండలాల్లోనూ స్వయం సహాయక బృందాలు ప్లాంట్ ఏర్పాటు చేసుకునే ందుకు ప్రభుత్వ భూమిని గుర్తిస్తామని తెలిపారు. కరీంనగర్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఓ శ్రీధర్, డీఎఫ్ఓ బాలమణి, డిఆర్ఓ పవన్ కుమార్ తదిత రులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం భరోసాగా ఉంటుంది

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దివ్యాంగులకు ఉచిత ఉపకారణా లను బుధవారం స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పంపిణీ చేశారు. నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంలో క్యాంపు నిర్వహించి 190 మంది అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారికి బుధవారం 27 లక్షల విలువ గల ఉపకరణాలను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. రాబోయే 2 నెలల వ్యవధిలో మరొకసారి క్యాంపు నిర్వహించి ఇంకా ఎవరైనా దివ్యాంగులు పెండింగ్లో ఉంటే వారిని గుర్తించి అవసరమైన పరికరాల పంపిణీకి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాలను ఆర్.బి.ఎస్.కే బృందాలు పర్యటిస్తూ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని, ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో వినికిడి సమస్య ఉన్న పిల్లలను గుర్తించామని వారికి త్వరలోనే ఉచితంగా వినికిడి యంత్రాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల జీవనోపాధి కోసం వ్యాపార యూనిట్ల స్థాపనకు రుణాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ మరొకసారి నియోజకవర్గంలో క్యాంపు నిర్వహించి మిగిలిన దివ్యాంగులకు కూడా ఉపకరణాలు అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రవేటు దీటుగా వైద్య సేవలు అందిస్తున్నామని పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి ని బాధపడకలకు విస్తరిస్తున్నామని త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పేద ప్రజలు ఆసుపత్రులలో డబ్బులు వృధా చేసుకోవద్దని ప్రస్తుతం మన ప్రభుత్వాసుపత్రులలో అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని వీటిని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన పలువురు డ్రైవర్లు, కండక్టర్లు, ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. సరైన సమయంలో రక్తం లభించక మరణాలు సంభవించే అవకాశం ఉందని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి, డిపో మేనేజర్లు విజయ మాధురి, మల్లయ్య, ఏవో మనోహర్ రెడ్డి, పిఓ చంద్రయ్య, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఆధ్యాత్మికతతో నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌక ర్యం, కళ్యాణ కట్ట, ధర్మ గుండం, బద్ది పోచమ్మ ఆల యం, హెల్ప్ సెంటర్ , సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని ప్రభుత్వ విప్ సూచించారు. ఫిబ్రవరి 26 న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడలో ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు 3 రోజుల పాటు మాహా జాతర ను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. గత మహా శివరాత్రి ఉత్సవాలకు 2 లక్షల 50 వేల మంది భక్తులు వచ్చారని, ప్రస్తుత సంవత్సరం 4 లక్షల కంటే ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆ స్థాయిలో మనం జాతర ఏర్పాట్లు చేయాలని వెల్లడించారు. జాతరకు వచ్చే భక్తులకు నీడ, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా పక్కన మున్సిపాలిటీలు, గ్రామాల నుంచి కార్మికులను డిప్యూటేషన్ చేసుకొని జోన్ల వారీగా విభజించే పారిశు ధ్య పక్కగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మజ్జిగ ప్యాకెట్లు, పాలు అందించేలా దేవస్థాన సంస్థ ఏర్పాట్లు చేయాలని అన్నారు. శివరాత్రి జాతరకు ఏ ఒక్క భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగడానికి వీలు లేదని, ఈ బాధ్యతను మనమంతా తీసుకోవాలని అన్నారు. శివరాత్రి సందర్భంగా దేవాలయానికి వచ్చే వి.ఐ.పి. లను ప్రత్యేక లైన్ లో తీసుకొని వెళ్ళాలని అన్నారు. ధర్మ గుండం వద్ద గజ ఈత గాళ్లను ఏర్పాటు చేయాలని, అక్కడ నీరు రెగ్యులర్ గా చేంజ్ చేస్తు ఉండేలా చూడాలని అన్నారు. భక్తులకు వీలైనంత తక్కువ సమయంలో రాజన్న దర్శనం జరిగేలా ఏర్పాట్లు ఉండాలని ప్రభుత్వ విప్ అధికా రులకు సూచించారు. జాతర సందర్భంగా ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు వేములవాడ కు గతం కంటే 30% అధికంగా బస్సు సర్వీసులు నడపాలని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటి కప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని ఆదేశించారు. అనం తరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ అందించిన సూచనలు పాటిస్తూ అధికారులు వివిధ శాఖల మధ్య ఉన్న చిన్న సమన్వయ లోపాలను పరిష్కరించుకొని పకడ్బందీగా జాతర నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ప్రధాన ఆలయం, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ ,జగిత్యాల రోడ్డు, పార్కింగ్ దగ్గర అవసరమైన హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలని అన్నారు. మహా జాతర జరిగే సందర్భంగా మద్యం అమ్మకాలను వేములవాడ పరిసరాలలో నిషేధించాలని అన్నారు. మహాశివరాత్రి జాగారం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని దానికోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రసాదం కౌంటర్ లు మరిన్ని చోట్ల పెట్టాలని అన్నారు. గతం కంటే అధికంగా పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయాలని, అక్కడ పోలీసుల కోసం టెంట్, త్రాగు నీటి సరఫరా ఉండాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద రోడ్డు ఆక్రమ ణలు కాకుండా డ్రైవ్ పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్, అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, ఈ.ఓ వినోద్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజా ప్రతినిధులు సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది తో పాటు తదితరులు ఉన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
గురువారం 9 జనవరి 2025



# గురుకులాల్లో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష

## - దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి 1 - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

గురుకుల పాఠశాలల్లో 2025 26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ విడుదలైంది. ఫిబ్రవరి ఒకటవ తేదీలోగా గురుకులాలలో ప్రవేశం కోరేవారు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో కోరారు.జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 5 వ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆయా గురుకులాలు స్వీకరిస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు ఖాళీల భర్తీకి, టీజీఎస్ డబ్ల్యూఆర్,ఈఐఎస్ గౌలి దొడ్డి, అలుగునూర్ సీఓఈలలో 9 వ తరగతిలో ప్రవేశాలకు, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతిలో ప్రవేశాలకు, టీజీఎస్ డబ్ల్యూఆర్ ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6వ తరగతిలో ప్రవేశానికి



దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వ అధికారులు ప్రకటన జారీ చేశారు.దరఖాస్తుని https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్లో మాత్రమే సమర్పించాలని సూచించారు.ఆయా ఖాళీల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 1వ తేదీని ఆఖరి తేదీగా ప్రకటించారు. ఫిబ్రవరి 23న పరీక్ష నిర్వహించనున్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తమ కులం, ఆదాయం, ఆధార్ కార్డు, జనన ధృవీకరణ సర్టిఫికెట్లతోపాటు ఒక ఫోటో కూడా ఆన్లైన్లో అప్లోడ్ చేయవలసి ఉంటుంది.అభ్యర్థుల సహాయార్థం సర్టిఫికెట్స్ సత్వరం జారీ చేసేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సహాయ కేంద్రాన్ని జిల్లా అధికారులు ఏర్పాటు చేశారు. కార్యాలయ పనివేళల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 05 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని కలెక్టర్ తన ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే బీఆరెస్ డ్రామాలు

## - రూరల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రొమాల ప్రవీణ్

**సూర్య, వేములవాడ**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే బీఆరెస్ డ్రామాలు ఆడుతుందని రూరల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రొమాల ప్రవీణ్ అన్నారు.వేములవాడ పట్టణంలో మంగళవారం రోజున బిఆర్ఎస్ నాయకులు అర్ధ నగ్న ప్రదర్శన చేయడంపై రూరల్ యుత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోమల ప్రవీణ్ తీవ్రంగా ఖండించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్ధనగ్న ప్రదర్శన మీరు దోచుకుని దాచుకున్నందుకా అర్థం కావడం రావడం లేదని ఏద్దేవా చేశారు. గడిచినటువంటి కాలంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది, తర్వాత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రుణమాఫీ నాలుగు దఫాలుగా చేస్తే ఆ మిత్తి కిందికే పోయింది తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదుఅని అన్నారు. ఈ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏకకాలంలో రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం ఇది కదా ప్రజాపాలన ఇది




కదా ప్రజా ప్రభుత్వం రైతులకు సంబంధించి మరి ఎకరానికి రైతు భరోసా 12 వేల రూపాయలు కేబినెట్లో తీర్మానం చేస్తే మీరేమో 15 వేల రూపాయలు ఇవ్వాలని ప్రదర్శనలు చేసి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని ఈ బిఆర్ ఎస్ పార్టీ చూస్తున్నది మండిపడ్డారు. గవర్నమెంట్ పది సంవత్సరాల నడిపి ఉన్నదంత దోచుకుని ఇప్పుడేమో ముసలి కన్నీరు కార్చుకుంటూ 15000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉన్నారు బిఆర్ఎస్ నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు సూటిగా మిమ్మల్ని అడుగుతవున్నం రైతు భరోసా మీరు మీ భూములకు గుట్టలకు పడవు భూములకు రియల్ ఎస్టేట్ భూములకు ఇచ్చి రాష్ట్రాన్ని దోచుకున్నారు, గడిచినటువంటి పదేళ్ల కాలంలో ఏనాడైనా రైతు పంట నష్టపోతే ఏరోజైనా మీరు రైతులని ఆదుకున్నార అని ప్రశ్నించారు. మాజీ శాసన సభ్యులు ఇక్కడున్నటువంటి నాయకులు అందరూ కూడా అకాల వర్షం వలన పంటలు నష్టపోతే ఏ ఒక్క రైతు కన్నా నష్టపరిహారం పదేళ్లలో ఇచ్చారా ఈరోజు మీరు రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్నారు. పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మొత్తం లూటీ చేసి మమ్ముల్ని ప్రశ్నిస్తారా అని తెలిపారు. మీరిచ్చిన దానికంటే ఎకరానికి 2000 రూపాయలు ఎక్కువ ఇస్తున్నాం కదా ఒక్కొక్కటిగా 6 గ్యారంటీలను అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యలను తీర్చుకుంటూ ముందుకు వెళుతున్న శాసనసభ్యులు ఆది శ్రీ నివాస్ నాయకత్వంలో వేములవాడ అభివృద్ధి ఒకవైపు సంక్షేమ పథకాలు ఒకవైపు, మొన్నటికి మొన్న వేములవాడకు ముఖ్య మంత్రి రాక సందర్భంగా వెయ్యికోట్ల రూపాయల నిధులు తీసుకురావడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రూరల్ మండల అధ్యక్షులు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రాధాకృష్ణ,చల్ల సురేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు సమల్ల రాజు, కమలాకర్, వినోద్, విష్ణు,ప్రశాంత్,రజినీతో పాటు ఉన్నారు.

# అనారోగ్య బాధితులకు ఆర్థికంగా అండ

- తక్షణమే సహాయం అందించిన జిల్లా కలెక్టర్
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



జిల్లాలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం అందించి భరోసా అందించారు.జిల్లాలోని తంగళ్ళపల్లి మండలకేంద్రానికి చెందిన కంసాని మహేశ్ కుమార్తె సమంత కొద్దిరోజులుగా బోన్ క్యాన్సర్తో బాధ పడుతున్నారు. దవాఖానలో చికిత్స అందించేందుకు చేతిలో డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి కి చెందిన గోపగాని వీరస్వామి గౌడ్ భార్య లివర్ సంబంధిత అనారోగ్య సమస్యతో బాధ పడుతున్నారు. తమ వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని ఆయా కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వారు బుధవారం విన్నవించారు. వారి సమస్యలపై వెంటనే చలించి తక్షణ ఆర్థిక సహాయం కింద కంసాని మహేశ్ కుమార్తె సమంతకు రూ. లక్ష, గోపగాని వీరస్వామి గౌడ్ కు రూ. 50 వేల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. తమకు సహాయం అందించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపారు.

# కరెంట్ స్తంభాన్ని తొలగించాలని సెస్ ఏఈకి వినతి

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ గార్డెన్ లో ప్రమాదకరంగా ఉన్న కరెంటు స్తంభాన్ని తొలగించి, మరొక చోటుకి చేర్చాలని విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ సభ్యులు బుధవారం వేములవాడ టౌన్ సెస్ ఏఈకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలో భాగంగా



చేస్తున్న గార్డెన్ మధ్యలో ప్రమాదకరమైన కరెంట్ స్తంభం ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందువలన ఆ స్తంభాన్ని మరొక్క చోటుకు తొలగించి అంబేద్కర్ విగ్రహ చౌరస్తా అభివృద్ధికి సహకరించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూలే కిషోర్, గుడిసె మనోజ్ కుమార్, చెర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య, తంగళ్లపల్లి**



ఇందిరమ్మ కాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాం నరేష్ ఆధ్వర్యంలో, ఉమ శ్రీనివాస్ 32000 రూపాయలు,B.నవనీత బాబు16000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్,ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి గడ్డం మధుకర్(చోటు) లకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ పొన్నాల పర్వారములు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు హారిక రెడ్డి, చెన్నమనేని ప్రశాంత్,గ్రామ కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్యామ్, మాజీ వార్డు సభ్యులు దున మహేందర్,పడిగె రాములు,భాగ్యలక్ష్మి, శ్యామల,మద్దికుంట లక్ష్మి,రాదవ్వ,బూర రేనవ్వ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, బోయినపల్లి**



మండలంలోని కోరెం గ్రామానికి చెందిన మారుపాక రమేష్ ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబానికి తన చిన్ననాటి స్నేహితులు 15వేల రూపాయల ఆర్థిక సహాయం, వివిధ వంట సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు గాజర్ల కిరణ్, రమేష్, నవీన్, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి

- మండల విద్యాధికారి సిహెచ్. శ్రీనివాస్ గౌడ్
- పిఆర్టీయూ టిఎస్ కాలమానిని ఆవిష్కరణ

**సూర్య, ఇల్లంతకుంట**



ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని మండల విద్యాధికారి సిహెచ్.శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టీయూ ఏస్ ముద్రించిన నూతన కాలమానిని, డైరీ లను మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా ఆవిష్కరణ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మండల అధ్యక్షులు ఐరెడ్డి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపించాలని ప్రధాన కార్యదర్శి గుర్రం సందీప్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత,సంఘ సీనియర్ బాధ్యులుతూంకుంట మోహన్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా బాధ్యులు నాగరాజు, రాజ్ కుమార్,సరోజ,మంజుల, మధు,బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సేవా పతకం అందుకున్న ప్రధాన అగ్నిమాపక అధికారి

**సూర్య, వేములవాడ**

వేములవాడ అగ్నిమాపక కేంద్రంలో ప్రధాన అగ్నిమాపక అధికారిగావిధులు నిర్వర్తిస్తున్న 1993 బ్యాచ్ కి చెందిన బండారి రాజేంద్రప్రసాద్ రాష్ట్రంలో సంభవించిన వరదలలో ప్రాణానికి తెగించి 33 మందిని రక్షించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆయనకు సేవ పతకం అందికున్నారు. ఈ సందర్భంగా డివిజనల్ అగ్ని మాపకాధికారి ఎమ్. శ్రీనివాస్ రెడ్డి, కేంద్ర అగ్ని మాపకాధికారి ఎన్. అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు బండారి రాజేంద్రప్రసాద్కు అభినందనలు తెలిపారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
గురువారం 9 జనవరి 2025




# గల్ఫ్ బాధితుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

## - త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీ - ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్

**సూర్య పెగడపల్లి**

గల్ఫ్ బాధితుల కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రం లోని ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 93 కల్యాణ లక్ష్మి, 219 సీఎం చెక్కులను లబ్ధిదారులకు విప్ లక్ష్మణ్ కుమార్ అందజేశారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా గల్ఫ్ బాధితుల కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ బాధితురాలు బైరి అంజమ్మకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ప్రొసీడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఆగేది లేదని, గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా



లేకున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేశామని అర్హత ఉండి ఇంకా రుణ మాఫీ కానీ రైతులు ఉంటే వారి రుణ మాఫీ బాధ్యత నాదే అని హామీ ఇచ్చారు. చివరి ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో బాగంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చూపుతామని దానిలో భాగంగా సంక్రాంతి తర్వాత రైతు భరోసా కింద ఎకరాకు పన్నెండు వేలు రైతుల ఖాతాలో జమ చేయబోతున్నామని అదే విధంగా భూమి లేని వారికి సంవత్సరానికి పన్నెండు వేలు ఇస్తామని, ఈ నెల ఇరవై ఆరు నుండి గ్రామాల్లో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి,తహశీల్దార్ రవీందర్,నందగిరి సింగిల్ విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఒరుగలి శ్రీనివాస్,మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, నాయకులు కడారి తిరుపతి,పూసల శోభ తిరుపతి,తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, అమిరిశెట్టి మల్లా రెడ్డి, దికొండ మహేందర్, సింగ సాని విజయలక్ష్మి స్వామి, కొండ మధుసూధన్ రెడ్డి,పురుషోత్తమ అనిల్ గౌడ్,మద్దెల సుధీర్,తోట మల్లేశం,చాట్లవిజయ భాస్కర్,ప్రశాంత్, తడగొండ రాజు, వంశీధర్ రావు, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

---

### సా అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో

# ఆరు-తడి వ్యవసాయం, డ్రోన్ స్ప్రేయింగ్ పై అవగాహన సదస్సు

**సూర్య గొల్లపల్లి**

గొల్లపల్లి మండల కేంద్రములో జిల్లా వ్యవసాయ అధికారి సహకారంతో సా అండ్ రీప్ అగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో UAV (యూఎవి) డ్రోన్ స్ప్రేయింగ్ వారితో కలసి గొల్లపెల్లి రైతు వేదికలో వివిధ గ్రామాల రైతులకు వరిలో ఆరు-తడి వ్యవసాయం, డ్రోన్ స్ప్రేయింగ్ వాడుక పద్ధతుల గూర్చి, ఉపయోగాలు గూర్చి అవగాహన సదస్సు పెట్టి రైతులకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కరుణ పాల్గొని, రైతులకు వరి పంటలో వెలువడే మిథేన్ అనే విష వాయువు, సల్ఫర్ దయాక్సైడ్ గూర్చి తెలియజేస్తూ, దానిని తగ్గించేందుకు రైతులు అందరు ఆరు-తడి పద్ధతి ద్వారా వ్యవసాయం చెయ్యాలని, దానివల్ల రైతులకు నీరు ఆదా, తెగుళ్లు, వేరు కుళ్ళు తెగుళ్ల తగ్గడం, భూసారం, దిగుబడి పెరగడం వివిధ లాభాల గూర్చి తెలియజేయడం జరిగింది.అదేవిదంగా కార్యక్రమంలో సా అండ్ రీప్ కంపెనీ ఆపరేషన్ హెడ్ మురళీధర్ రావు మాట్లాడుతూ వరిలో వచ్చే



మీథెన్ విష వాయువు, సల్ఫర్ దయాక్సైడ్, వాయు తగ్గించే ఉద్దేశ్యంతో రైతులకు ఆరు-తడి వ్యవసాయం గురించి, మా కంపెనీ ఎగ్జిక్యూటివ్స్ అందరు మీ పొలంలోకి వచ్చి మీకు ఆరు-తడి వ్యవసాయం పైన తగిన సలహా-సూచనలు ఇవ్వడం జరుగుతుంది. మీకు వరి పొలంలో ఏదైనా సందేహాలకు మా ఎగ్జిక్యూటివ్స్ సంబంధింత అధికారులతో చర్చించి సూచనలు చేయడం జరుగుతుంది అని తెలియజేసారు. మాజీ-సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ సా అండ్ రీప్ కంపెనీ వారు మన గ్రామానికి వచ్చి వరి లో ఆరు-తడి పద్ధతులు తెలియజేసి, పరివేక్షించడం చాలా సంతోషం కావున రైతులందరు వారు చెప్పే విషయాన్ని విని పాటించాలని, కంపెనీ వారికి సహకరించాలని కోరుకుంటున్నాను.కార్యక్రమంలో UAV-tech డ్రోన్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ మనోహర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పని ముట్లు వాడకం ఎంతో ఉపయోగం, రైతులకు తక్కువ ఖర్చు, తక్కువ శ్రమతో, డ్రోన్ స్ప్రేయింగ్ తో ఫర్టిలైజర్ స్ప్రే చేసుకొని, శ్రమ- ఖర్చు అదా చేసుకోండి అని తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, గొల్లపల్లి AMC మాజీ ముస్కు లింగ రెడ్డి, AEO లు, UAV డ్రోన్ కంపెనీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నసీర్, సా అండ్ రీప్ కంపెనీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, వశిష్ట కుమార్, జిల్లా కోఆర్డినేటర్ స్వప్న, హేమంత్, వినోద్, ఎగ్జిక్యూటివ్స్, మండలం లోని వివిధ గ్రామాలనుంచి రైతులు పాల్గొన్నారు.



---

# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోండి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య జిగిత్యాల ప్రతినిధి**



ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ బి, సత్య ప్రసాద్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

---

## ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో పతకాలు

**సూర్య జగిత్యాల టౌన్**



గత నెలలో జగిత్యాలలో జరిగిన జిల్లా స్థాయి కప్పులో ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థాయిలో నెగ్గి రాష్ట్ర స్థాయికి ఎంపికై డిసెంబర్ నెల 27వ తేదీన హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో స్విమ్మింగ్ లో పదవ తరగతి చదువుతున్న ఎన్ చంద్రమోహన్ ద్వితీయ స్థానం(రజత పతకం) బాక్సింగ్ లో 9వ తరగతి చదువుతున్న వి అఖిల్ తృతీయ స్థానం(కాంస్య పతకం) పొందారు. వీరిని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి చంద్రకళ, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు, ఉపాధ్యాయులు సూర్యప్రకాష్, శ్రీనివాస్, సురేందర్, మల్లికార్జున్, సంజీవయ్య, పద్మ, విద్యా దేవి, హరిత,అరుణ,రజిని అభినందించారు

## ఫోనును రికవరీ చేసి బాధితుడికి అందచేసిన ఎస్సై

**సూర్య కోరుట్ల రూరల్**



ఐలాపూర్ గ్రామానికి చెందిన మేనుగు లోకేష్, చల్ల రవితేజ, డిసెంబర్ 28 నా కోరుట్ల పట్టణంలో ఫోన్‌లను పొగొట్టుకోగ ఈ మేరకు వెంటనే ఆయన కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌లు రికవరీ చేసి మంగళ వారం బాధితులకు ఎస్సై, శ్రీకాంత్ అందజేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే బాధితులుపోలీస్ స్టేషన్లో సంప్రదించాలని,సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించవచ్చని ఎస్ఐ తెలిపారు.

## వాహన చోదకులు నియమ నిబంధనలు పాటించాలి

**- మల్యాల సిఐ నీలం రవి**

**సూర్య పెగడపల్లి**



వాహనాలు చోదకులు నడిపేటప్పుడు నియమ నిబంధనలు పాటించాలని మల్యాల సిఐ నీలం రవి పేర్కొన్నారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో బుధవారం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక డ్రైవర్ల చే రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రవి మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా నియమ నిబంధనలతో వాహనాలు నడపాలని, తగుజాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సిహెచ్ రవి కిరణ్, సిబ్బంది ఎల్లయ్య, వెంకటరెడ్డి, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆద్య ఫెర్టిలిటీ సెంటర్ ఆకస్మిక తనిఖీ

**సూర్య జగిత్యాల అర్బన్**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆద్య పర్టిలిటీ సెంటర్‌ను ప్రోగ్రాం ఆఫీసర్ మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను,స్కానింగ్ యంత్రాన్ని పరిశీలించారు. ఫారం ఎఫ్ నివేదికలు ఆన్లైన్లో సబ్మిట్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల 5వ తారీఖు లోపు మోతేవాడలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఫామ్ ఎఫ్ లు సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్లు భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, ఆరోగ్య పర్యవేక్షకులు ఇండివర శ్యామ్ పాల్గొన్నారు.

## గంజాయి అమ్మితే కఠిన చర్యలు

**సూర్య పెగడపల్లి**



నిషేధిత గంజాయి అమ్మిన కొన్న కఠిన చర్యలు తీసుకుంటామని మల్యాల నీలం రవి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ మండలం లోని నరసింహుని పేట గ్రామ శివారులో గత నాలుగు రోజుల క్రితం నలుగురు వ్యక్తులు కిలో గంజాయితో పట్టు పడగా వారికి గంజాయిని అమ్మిన వ్యక్తి అనక సురేష్ గ్రామం బొప్పాపూర్, ఆదిలాబాద్ జిల్లా వ్యక్తిని అరెస్టు చేసి డిమాండ్ చేసిన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై రవికిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### సా అండ్ రీప్ కంపెనీ ఆధ్వర్యంలో

# AWD విధానం, తక్కువ ధరకే స్ప్రేయింగ్ డ్రోన్ పై అవగాహన సదస్సు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో వ్యవసాయ అధికారి సహకారంతో సా అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో UAV(యూఎవి) స్ప్రేయింగ్ డ్రోన్ వారితో కలసి సుల్తాన్ పూర్ గ్రామ రైతులకు వరిలో ఆరు-తడి వ్యవసాయం, స్ప్రేయింగ్ డ్రోన్ వాడుక పద్ధతుల గూర్చి ఉపయోగాలు-అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సా అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండీ సూరజ్ తేజ పోట్లపల్లి పాల్గొని, రైతులకు వరి పంటలో మిథేన్ అనే విష వాయువు, సల్ఫర్ డయాక్సైడ్ గూర్చి తెలియజేస్తూ, దానిని తగ్గించేందుకు రైతులు అందరు ఆరు-తడి పద్ధతి ద్వారా వ్యవసాయం చెయ్యాలని, దానివల్ల రైతులకు నీరు ఆదా, తెగుళ్లు, వేరు కుళ్ళు తెగుళ్ల తగ్గడం, భూసారం, దిగుబడి పెరగడం,డ్రోన్ వాడకం వల్ల కలిగే లాభం, రైతులకు తక్కువ ఖర్చు తో డ్రోన్ సపోర్ట్. వివిధ లాభాల గూర్చి తెలియజేయడం జరిగింది. అదేవిదంగా కార్యక్రమంలో డ్రోన్



యు వి ఎ -టెక్ కంపెనీ ఎండీ మౌతిక్ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ వరిలో రైతులు ఎరువు వాడకం, ఫెస్టిసైడ్ వాడకం వల్ల వచ్చే కూలీల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రైతులకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పని ముట్లు వాడకం ఎంతో ఉపయోగం, రైతులకు తక్కువ ఖర్చు, తక్కువ శ్రమతో,స్ప్రేయింగ్ డ్రోన్ తో ఫర్టిలైజర్ స్ప్రే చేసుకొని, శ్రమ- ఖర్చు అదా చేసుకోండి. సా అండ్ రీప్ కంపెనీ తో కలసి పనిచేయ్యాడనికి ముందుకు వచ్చాము కావున రైతులందరు ఈ అవకాశం వాడుకుంటారు అని ఆశిస్తున్నాను. AEO గణేష్ మాట్లాడుతూ మీథెన్ విష వాయువు, సల్ఫర్ డయాక్సైడ్, వాయు తగ్గించే ఉద్దేశ్యంతో రైతులకు ఆరు-తడి వ్యవసాయం గురించి రైతుల దగ్గరకు ఎగ్జిక్యూటివ్స్ అందరు మీ పొలంలోకి వచ్చి మీకు ఆరు-తడి వ్యవసాయం పైన తగిన సలహా-సూచనలు ఇవ్వడం జరుగుతుంది. మీకు వరి పొలంలో ఏదైనా సందేహాలకు ఎగ్జిక్యూటివ్ తో మమల్ని సంప్రదిస్తే సంబంధింత అధికారులతో చర్చించి సూచనలు చేయడం జరుగుతుంది అని తెలియజేసారు. మాజీ-సర్పంచ్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సా అండ్ రీప్ కంపెనీ వారు మన గ్రామానికి వచ్చి వరి లో ఆరు-తడి పద్ధతులు తెలియజేసి, పరివేక్షించడం చాలా సంతోషం కావున రైతులందరు వారు చెప్పే విషయాన్ని విని పాటించాలని, కంపెనీ వారికి సహకరించాలని కోరుకుంటున్నాను. కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, ఐతరాజ్ పల్లి మాజీ ఎంపీటీసీ, UAV డ్రోన్ కంపెనీ ప్రతినిధులు, సా అండ్ రీప్ కంపెనీ COO మురళీధర్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లు వెంకటరమణ, వశిష్ట కుమార్, జిల్లా కోఆర్డినేటర్ స్వప్న, హేమంత్, ప్రత్యుష, ఎగ్జిక్యూటివ్‌లు, రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ

### - జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి - ఓదెల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య ఓదెల**

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు ఒక ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తానని కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాదు-మెదక్ పట్టబద్ధుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలో పలువురు పట్టబద్ధులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన నరేందర్ రెడ్డికి కొలనూరు పెగడపల్లి వద్ద స్థానిక యువత బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు. అనంతరం నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక ఇతర దేశాలకు వలసలు వెళుతున్నారని నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక



కార్యాచరణతో ముందుకెళ్తానని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను పునరుద్ధరించి E-లైబ్రరీగా మారుస్తానని వెల్లడించారు. గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు లేక నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్ని గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తారని అన్నారు. ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్స్ స్కీమ్‌తో పాటు 317 G ఓ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గెస్ట్ లెక్చురర్లు,పార్ట్ టైం సిబ్బంది చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి మంత్లీ పే స్కెల్ అమలుకు కృషి చేస్తారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదలకు కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేటు టీచర్లకు హెల్త్ కార్డులతో పాటు ఉద్యోగ భద్రత కల్పించేందుకు వారి యాజమాన్యాలతో మాట్లాడుతానని పేర్కొన్నారు. పట్ట బద్రుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని వారికి ఎల్లవేళలా చేదోడు వాదోడుగా ఉంటానని అన్నారు.. అదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తానని బీసీ ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిలలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించేందుకు కృషి చేస్తానని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తానిపర్తి తిరుపతిరావు, ఎర్రం శెట్టి మునిందర్, గీతాంజలి రాజేశం, బోడకుంట రాజేష్, అంకం రమేష్, దొడ్డే శంకర్, వేముల కిరణ్ బ్రహ్మచారి హరికృష్ణ గౌడ్ శివ శ్రీకాంత్ గౌడ్ పుప్పాల రాజశేఖర్ ఎస్ఎల్ మూర్తి, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముత్యంరావు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను, రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని, వెంటనే కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో ప్రధాని ముందే రాజ్యాంగ నిర్మాతను అవమానపరిస్తే ఆయన స్పందించకపోవడం బాధాకరమనీ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిన మున్సిపల్ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని వెంటనే వారి సమస్యలను పరిష్కరించలేని యెడల సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమావేశంలో మున్సిపల్ యూనియన్ గౌరవ సలహాదారులుగా కే. రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి, జ్యోతి, సిపెల్లి రవీందర్, పెద్దపల్లి మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ కె రామ్మోహన్ రెడ్డి, రాజు, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆరెపల్లి చంద్రయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, నాయకులు బొంకూరి సాగర్, కుక్కఅన్వేష్, మద్దెల రాజయ్య, బొంకూర్ శంకర్, ఎం. కొమురయ్య, ఆంజనేయులు,ఎండి మసూద్, చింతల మరియా, భూలక్ష్మి, సలిగంటి సుశీల, కాంపెల్లి దేవమ్మ, బడుగు అంజయ్య, సరిగంటి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

### - వైద్య బృందాన్ని అభినందించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపెల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో యూటిరైన్ ఫాబ్రియార్డ్స్ ద్వారా దాదాపు కేజీ నర గల 2 గడ్డలను ఆసుపత్రి వైద్య బృందం శస్త్ర చికిత్స ద్వారా తొలగించింది. క్లిష్టమైన సర్జరీని విజయవంతం చేసిన వైద్య బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందనలు తెలియజేశారు. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 45 సంవత్సరాల మహిళ గత 3 సంవత్సరాలుగా గర్భ సంచిలో పెద్ద గడ్డలతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జిల్లా ఆసుపత్రికి సిఫారసు చేయగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణలో వైద్య బృందం విజయవంతంగా ఆపరేషన్ చేసి రెండు గడ్డలతోపాటు, గర్భసంచిని తొలగించారు. మహిళకు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు డాక్టర్ అనసూయ, డాక్టర్ శౌర్య, డాక్టర్ శ్రీధర్ లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఆసుపత్రిలో గర్భసంచి సమస్యలకు సంబంధించిన శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఉచిత వైద్య శిబిరం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 9, 10 వార్డు సభ్యుల కోసం బుధవారం పల్లె శాంతరాజ్ అయన సతీమణి రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశా రు. నూతన సంవత్సరంలో సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడే మంచి కార్యాలతో ముందుకు వెళ్లాలనే ఉద్దేశంతో మినీ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని దేశ స్వేచ్ఛ సంపాదకీయుడు, రచయిత పల్లె శాంతిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమానికి అప్పన్నపేట, సెంట్ ఆన్స్ ఆసుపత్రికి చెందిన వైద్యురాలు పియోరినా స్వచ్ఛందంగా పాల్గొని, రోగులను పరిశీలించి, రక్త పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేశారు. ఉచితంగా మందులను పంపిణీ చేసినందుకు గ్రామస్తులు పల్లె శాంతిరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ హెలెన్, సుమ, అక్షయ, పల్లె రాయమల్లు, నాగభూషణం, గిద్యోను, అజయ్, పులిపాక అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘ భవనానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలోనీ 13వ వార్డులో బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణానికి బుధవారం వేద పండితులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. ఎస్.డి.ఎఫ్ నిధులు 10 లక్షలతో బ్రాహ్మణ సంఘ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదమంత్రాలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, కౌన్సిలర్ పాగాల సోని శ్రీకాంత్, పట్టణ కౌన్సిలర్లు నూగిళ్ళ మల్లయ్య, భుతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ధన్నాయక దామోదర్ రావు, సల్వాజి తిరుమల్ రావు, దేవరకొండ రాజు, బ్రహ్మణులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు

### - సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అక్రమంగా గుడుంబా అమ్మిన, రవాణా చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్ పేర్కొన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పేట గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళను స్థానిక తహసిల్దార్ ఎండి వకీల్ ఎదుట ఎస్సై చిరంజీవి బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్స్ బీర్బల్, సంతోష్, సుమలత పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు "వరం" - మెట్‌పల్లి ప్రభుత్వ "డిగ్రీ" కళాశాల

## - ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. సంజీవ్



**సూర్య ఇబ్రహీంపట్నం**

మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేద విద్యార్థులకు వరంగా తయారయ్యిందని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అసం సంజీవ్ అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరటానికి అడ్మిషన్ల ప్రచార కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.అనంతరం ప్రిన్సిపాల్ సంజీవ్ మాట్లాడుతూ, మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏబీ బీకాం కోర్సులు ఉన్నాయని, ఆ కోర్సులలో పేద విద్యార్థులు అధిక సంఖ్యలో చేరాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో పోటీ ప్రపంచం ఉందని,అందువల్ల బీ ఏబీ బీ.కాం కోర్సులు విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడతాయని ఆయన ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒక్కటే ఉందని, ఆ కళాశాలలో అధిక సంఖ్యలో అడ్మిషన్లు తీసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.సంజీవ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కే. వేంకయ్య మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్ పల్లి మండలాల్లో ఒక్కటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉందని గుర్తు చేస్తూ, విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలపడానికి ఈ కళాశాల ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆ కళాశాలలో అనుభవం గల బోధన మరియు బోధనేతర సిబ్బంది ఉన్నారని, విద్యార్థుల అభివృద్ధి కోసం వారు అహర్నిశలు కృషి చేస్తారని స్పష్టం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని,అందువల్ల మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తుంటి దేవన్న, అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్,కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఏ.మనోజ్ కుమార్ లతో పాటు లెక్చరర్లు గట్టయ్య,అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్య, జూనియర్ అసిస్టెంట్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరణ చేయడానికి ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్, రెండు వేల రూపాయలను విరాళంగా అందజేశారు. సరస్వతి దేవి విగ్రహాన్ని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థాపించాలని, అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంజీవ్ హామీ ఇచ్చారు.

# ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అన్నప్రాసనలు, శ్రీమంతాలు, అక్షరాభ్యాసం



**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ సిడిపిఓ మమత ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు,పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నపాసనలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ ఐదు నెలల నుండి 9 నెలల గర్భిణీలకు శ్రీమంతాలు,ఆరు నెలల నిండిన పిల్లలకి అన్నప్రాసన, రెండు సంవత్సరాల ఆరు నెలల పిల్లలకి అక్షరాభ్యాసం చేయించారు.పిల్లలకి చలికాలంలో సీజనల్‌గా వచ్చే వ్యాధుల గురించి వివరిస్తూ, పిల్లలను వెచ్చదనంగా ఉంచాలని, ప్రతిరోజు వేడివేడిగా ఆహారం వండుకొని తినాలని,చల్లటి పదార్థాలను తీసుకోవద్దనీ,మన ఇంటి చుట్టుప్రక్కల శుభ్రంగా ఉండాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లో నుండి బయటకు వెళ్లి వచ్చిన వెంటనే సబ్బుతో చేతులు కడుకోవాలని సూచించారు. ఆకుపచ్చ రంగులో ఉన్న కాయగూరలు, ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవాలని, వీలైనంత వరకు మాంసకృత్తులు తక్కువ మోతాదులో తీసుకోవాలని,అయోడిన్ ఉప్పుని వాడాలని నువ్వులు బెల్లము కొబ్బరి పల్లీలు ప్రతి గర్భిణీ బాలింత,కిషోర్ బాలికలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీలో ఉండవలసిన పిల్లలు ప్రైవేట్ స్కూల్‌కి పంపకుండా అంగన్వాడిలో అందే సేవలు అందుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి హెచ్.ఓ. ప్రేమల,హెల్త్ సూపర్వైజర్ ఉమా రాణి,ఏఎన్ఎం లు భాగ్యలక్ష్మి ,రజిత, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి రాణి, గ్రామ పంచాయితీ సెక్రెటరీ టి.రాజేష్,ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి,అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, గర్భిణీలు,బాలింతలు,ప్రీస్కూల్ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకుల నిరసన కార్యక్రమం

**సూర్య ఇబ్రహీంపట్నం**



కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ బిదురిని వెంటనే బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన యువజన కాంగ్రెస్ శ్రేణులపై బిజెపి గుండాల దాడికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి.శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కోరుట్ల నియోజవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్, మండల అధ్యక్షులు నల్లూరి సాగర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపి రమేష్ బిదోరి దిష్టి బొమ్మను దహనం చేసి బిజెపి పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ ఉపాధ్యక్షులు దీపక్ రాజ్ మాట్లాడుతూ రమేష్ బిదోరి యొక్క అనుచిత వ్యాఖ్యలు, మహిళల పట్ల అగౌరపరిచే విధానం కూడా దేశం కోసం ధర్మం కోసమా అని బిజెపిని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో సేవాదళ్ మండల అధ్యక్షులు సొల్లు ముత్యం రెడ్డి, ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు మగ్గిడి నంద కిషోర్,యూత్ కాంగ్రెస్ నాయకులు కనుక దినేష్, లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొని నిరసన తెలియజేయడం జరిగింది.

## ప్రవాసి భారతీయ దినోత్సవ వేడుకలకు జిల్లా వాసికి అవకాశం

**సూర్య జగిత్యాల**




కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ప్రవాసి భారతీయ దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం జగిత్యాల జిల్లా వాసికి దక్కింది.18 వ ప్రవాసీ భారతీయ దినోత్సవ వేడుకలు ఒరిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లో జరగనుండగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దుబాయ్ నుండి 250 మంది ప్రవాసీ భారతీయులు మంగళవారం ఒరిస్సాకు బయలుదేరారు. ఈ బృందంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ముగ్గురికి అవకాశం దక్కింది. బిజెపి ఏపీ ఇంచార్జ్ డొక్కా శ్రీనివాస్, బిజెపి యూఏఈ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి తో పాటు జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం తొంబరావు పేటకు చెందిన గంగారాం ఒడ్రే ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. వేడుకల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం వివిధ దేశాల్లో ఉన్న భారతీయులకు ఆయా రంగాలలో చేసిన సేవలకు గాను ప్రవాసీ భారతీయ అవార్డులతో సన్మానించనుంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన భారత ప్రభుత్వానికి, ఇండియన్ కౌన్సిలేట్ ఆఫ్ ఇండియా దుబాయ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ తోటల సందర్శన

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని వల్భాపూర్, నర్సింగాపూర్, రెడ్డిపల్లి గ్రామాలలోని పామాయిల్ తోటలను జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి రవిలాల శ్రీనివాసరావు బుధవారం సందర్శించారు. తోటలో రైతులు తీసుకోవాల్సిన సమగ్ర సస్యరక్షణ చర్యలు నీటి, ఎరువుల నిర్వహణ, పూత తొలగించడం గురించి వివరించారు. ఇందులో హుజురాబాద్ డివిజన్ ఉద్యాన అధికారి బి. మంజువాణి, లోహియ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్




పి. శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

## గాయకుడు గంగాధర్ నాయక్‌కు
# గాన కోకిల నంది పురస్కారం

**సూర్య,రాయికల్**



మండలంలోని వడ్డె లింగాపూర్‌కి చెందిన ప్రజా గాయకుడు రచయిత భూక్యా గంగాధర్ నాయక్‌కు గాన కోకిల నంది పురస్కారం అందుకున్నాడు. గాన కోకిల కళానికేతన్ 32వ వార్షికోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో రాణించిన వారికి అందించే నంది పురస్కారం లో భాగంగా సాంస్కృతిక విభాగంలో ఉత్తమ గాయకుడిగా నంది పురస్కారానికి గంగాధర్ నాయక్ ను ఎంపిక చేయగా,మంగళవారం రాత్రి జగిత్యాల లోని టౌన్ హాల్ శుభమస్తు కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ఆడువాళ్ళ జ్యోతి,యూట్యూబ్ స్టార్స్ పుష్ప టు సింగర్ లక్ష్మి, ఓ పిల్లగా వెంకటేష్ ఫేమ్ పూజ నాగేశ్వర్,లాస్య స్మైలీ గాన కోకిల కళానికేతన్ సభ్యులు,అతిధుల చేతుల మీదుగా నంది పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ఇతర రాష్ట్రాల్లో చూపిస్తూ,జానపద సామాజిక ఉద్యమ రచయిత, గాయకుడిగా రాణిస్తున్న సందర్భంగా అవార్డును ఉత్తమ గాయకుడిగా ఎంపిక చేసి అందించడం జరిగింది.ఈ యొక్క అవార్డుకు ఎంపిక చేసినటువంటి ఎలిగేటి రాజేంద్రప్రసాద్ గాన కోకిల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు గంగాధర్ నాయక్.

## తెలుగు పద్యాలు విద్యార్థులకు నైతిక విలువలు నేర్పిస్తాయి

**సూర్య,రాయికల్**



బాలబాలికల్లో నైతిక విలువలు పెంపోదించడానికి తెలుగు పద్యాలు ఎంతగానో దోహదపడుతాయని రాయికల్ పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ అన్నారు.కంచి కామకోటి పీఠం వారి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు రాయికల్ లో మహాభారత పద్య సుమార్చన కార్యక్రమం నిర్వాహకులు చెరుకు మహేశ్వర శర్మ నిర్వహించారు. విద్యార్థులచే పద్య పఠనం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాణ ఇతిహాసాలు,శతకాలు, పద్యాలు,సనాతన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడానికి తోడ్పడతాయని అన్నారు.పద్య పఠనం చేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.రాజేశం,పి.రాజశేఖర్,చెరుకు మహేశ్వర శర్మ, కె.ప్రశాంత్,పి.రమేష్,అయిత పద్మ,గుండేటి తరంగిణి,ఏనుగు రజిత,అర్షియాఫర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ విగ్రహ కమిటీ ఎన్నిక

## - నియోజకవర్గ అధ్యక్షుడిగా వన తడుపుల అంజయ్య

**సూర్య కోరుట్ల రూరల్**



ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహం ఏర్పాటుకు నూతన విగ్రహ ప్రతిష్ట కమిటీని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గజ్జల స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో, కోరుట్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన వనతడుపుల అంజయ్యను, కోరుట్ల నియోజకవర్గ విగ్రహ కమిటీ అధ్యక్షులుగా ఎంపిక చేయడం జరిగిందని అధ్యక్షులు, గజ్జల స్వామి తెలియజేశారు. త్వరలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో కమిటీలు వేస్తామని, ఈ జనవరి 31న కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో గద్దర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని, అంజయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం సంతోషంగా ఉందని తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన తెలియజేశారు.

# మృతుడు భీమయ్యకు నివాళి

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు సిలివేరు గణపతి తండ్రి భీమయ్య బుధవారం మృతి చెందారు. వారి భౌతిక కాయాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు మల్లేష్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మాజీ సర్పంచ్ సంపత్ రావు, కొండాల్ రెడ్డి, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు ప్రత్యేక కార్యాచరణ అవలంభిస్తూ

# యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు

**- కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఎం. రమేష్ బాబు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకైన రైతులకు ప్రత్యేక కార్యాచరణ అవలంభిస్తూ యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఎం.రమేష్ బాబు గారు తెలిపారు. ఈ ఏడాది (1-1-2024 నుండి 31-12-2024) వరకు 1204 సర్వీసులను మంజూరు చేశామని తెలిపారు. ఒక డిసెంబర్ నెలలోనే దాదాపు 160 సర్వీసుల మంజూరు చేశామని తెలిపారు. 2023 సంవత్సరంతో పోల్చుకుంటే దాదాపు 30 శాతం పెరిగిందని అన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరుకు తీసుకోవాల్సిన అన్ని సత్వర చర్యలు తీసుకుంటూ త్వరితగతిన రిలీజ్ చేస్తున్నామని వివరించారు. రైతుల పట్ల నిబ్బద్ధత వారి శ్రేయస్సు కోరుకుంటూ వారికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అధిక ప్రాధాన్యత ఇస్తూ మంజూరు విషయంలో పెద్దపీట వేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు .వ్యవసాయ సర్వీసుల మంజూరు ప్రక్రియ మొత్తం ఆన్ లైన్ చేయడం ద్వారా ఎప్పటికప్పుడు దరఖాస్తు ఎక్కడ పెండింగ్



ఉన్నది, ఎవరి దగ్గర పెండింగ్ ఉన్నది దానికి గల కారణాలను సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్ (ఆన్ లైన్)లో చూసుకునే వెసులు బాటు ఉందన్నారు. దీని ద్వారా మంజూరులో ఆలస్యం లేకుండా వేగంగా మంజూరు అవుతున్నాయని అన్నారు. అలాగే E-Stores విధానం ప్రవేశపెట్టడం ద్వారా కావాల్సిన మెటీరియల్‌ను ఆన్ లైన్ ద్వారా రిజర్వ్ చేసుకొని మెటీరియల్‌ను కావాల్సిన సమయంలో తీసుకొని పనులు ప్రారంభించడం వలన వెంటనే మంజూరుకు ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. పేపర్ పని లేకుండా ఆన్ లైన్ ద్వారా మెటీరియల్ తీసుకునే సౌలభ్యం విద్యుత్ శాఖకు, రైతులకు ఎంతో మేలు చేకురుతుందని చెప్పారు. అలాగే ఒక పనికి సంబంధించిన మెటీరియల్ ఏమైనా మిగిలి ఉంటె వేరే పనికి పేపర్ ట్రాన్సా క్షన్ ద్వారా మార్చుకొనే వెసులుబాటు మొత్తం కూడా ఆన్ లైన్ లోనే చేశామని తెలిపారు. ఈ పద్ధతి వలన క్షేత్ర స్థాయిలో పనిచేసే విద్యుత్ అధికారులకు ఎంతగానో సమయం ఆదా అవుతుందని వివరించారు. విద్యుత్ అధికారులు రైతులకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించే దిశగా "పొలంబాట" కార్యక్రమాన్నిచేపట్టామని చెప్పారు.రైతులకు వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని వెనువెంటనే మంజూరు చేసేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

# మహిళ జూనియర్ కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




సైబర్ జాగృక్త దివస్ సందర్భంగా కరీంనగర్ లోనీ ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ప్రతిరోజు పెరుగుతూనే పోతున్నాయి.ఈ యొక్క నేరాల కట్టడికి ప్రతి ఒక్కరు అవగాహనతో ఉండాల్సినటువంటి అవసరం ఉంది. మీ పేరు పైన పార్సల్ వచ్చిందని, ఆ యొక్క పార్సల్లో డ్రగ్స్ ఉన్నాయని మరియు ఆదేవిధంగా ట్రై నుంచి ఫోన్ చేస్తున్నామనీ మీ యొక్క సిమ్ కార్డ్ పైన టెర్రరిస్ట్ యాక్టివిటీస్, కేసులు నమోదు కావడం జరిగిందని మిమ్మల్ని అరెస్టు చేస్తున్నామనీ మీరు మాతో వీడియో కాల్‌లో ఉండాలని పోలీస్ ఉన్నతాధికారుల లాగా యూనిఫాం వేస్తూ అక్కడనే ఒక కోర్టు లాంటి ప్రాంతాన్ని కూడా వారు చూపిస్తూ మిమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ డిజిటల్ అరెస్టు చేస్తున్నామని మోసం చేస్తున్నారు. చట్టాన్ని అమలు చేస్తున్నటువంటి ఏ సంస్థలు కూడా వాట్సాప్ కాల్ మరియు స్కైప్ లాంటి సోషల్ మీడియా సాధనల ద్వారా వీడియో కాల్ చేస్తూ మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నామనీ చెప్తే ఎవ్వరు కూడా నమ్మకూడదనీ డిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, డిజిటల్ అరెస్ట్ వంటివి లేవని పోలీసు వారు ప్రజలకు సూచనలు జారీ చేయడం జరిగింది. రివ్యూ రేటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బెట్టింగ్ ఫ్రాడ్ లాంటి మోసాలకు సైబర్ నేరగాలు పాల్పడుతున్నారని, బ్యాంక్ అధికారులు అంటూ ఫోన్ చేస్తూ ఓటిపిలు అడిగిన, మొబైల్ ఫోన్ లోకి వస్తున్నటువంటి APK ఫైల్స్ లను క్లిక్ చేయవద్దని సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసు అధికారులు సూచనలు దారి చేయడం జరిగింది. సోషల్ మీడియా సాధనాలు అయినటువంటి ఇన్స్టాగ్రాం, ఫేస్బుక్, స్నాప్ షాట్ లాంటి సాధనలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మెసేజ్లు పెట్టిన వాటికి స్పందించవద్దని, మీ యొక్క ఫ్రెండ్స్ పేరుతో ఫోటోస్ పెట్టి డబ్బులు అడిగితే మొదటగా నిర్ధారించుకున్న తర్వాతనే వారికి రెస్పాండ్ కావాలని వారు అడగడం తోటే డబ్బులు పంపివ్వకూడదని పోలీస్ అధికారులు సూచనలు జారీ చేశారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 లేదా www.cybercrime.gov.in వెబ్సైట్లో కంప్లైంట్ చేయవచ్చని పోలీస్ అధికారులు సూచనలు జారి చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ డీఎస్పి నర్సింహారెడ్డి, ఇన్స్పెక్టర్ సునీల్, సబ్ ఇన్స్పెక్టర్ జోష్న, సైబర్ క్రైమ్ సిబ్బంది వెంకటేష్, వసిం అక్రం, ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కళాశాల సిబ్బంది, 700 మందికి పైగా విద్యార్థులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికిగాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

# నాణ్యతలో లోపాలున్నాయి ఇప్పటికైనా సరిదిద్దాలి

**- హెరిటేజ్ భవనం మల్టీ పర్పస్ పాఠశాలను కాపాడాలి**

**- కాంట్రాక్టర్, అధికారులకు పలు సూచనలు చేసిన సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్మార్ట్ సిటీ పనులలో భాగంగా కేంద్ర ప్రభుత్వ వాటా మరియు రాష్ట్ర ప్రభుత్వ వాటా ధనం దాదాపు పదకొండు కోట్లతో పనులు చేపట్టిన మల్టీ పర్పస్ పార్కు పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు.నాణ్యతలో లోపాలున్నాయని ఇంకా అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు అధికారులకు సూచించారు.ఎవరి ఒత్తిడి ఉన్నప్పటికీ నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందని గతంలో చేసిన పొరపాట్లు చేస్తే చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో నడువదని చూస్తూ ఊరుకోమని కాంట్రాక్టర్‌ను అధికారులను హెచ్చరించారు.హంపి థియేటర్ వెనక వారసత్వ కట్టడం మల్టీ పర్పస్ పాఠశాల దెబ్బతిని ఉందని దాన్ని కొంత తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సుడా చైర్మన్ వెంట కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, భూమాగౌడ్, సరిల్ల ప్రసాద్ నాయకులు ఎండి తాజ్, ఆర్ష మల్లేశం, కాశెట్టి శ్రీనివాస్, మెండి చంద్రశేఖర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పెద్దిగారి తిరుపతి, కుర్ర పోచయ్య,దన్న సింగ్, జక్కుల మల్లేశం, జీడి రమేష్, మీరాజ్, బషీర్, సుదర్శన్, ఎల్లారెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఈఈ స్మార్ట్ సిటీ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములను బుధవారం అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ పరిశీలించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్‌లను క్షుణ్ణంగా తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదులను వి వి ప్యాట్ ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిది మడుపు మోహన్,బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలి పాల్గొన్నారు.

# బంధువుల నుండి చట్టబద్ధమైన దత్తత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంటకు చెందిన, హుజూరాబాద్‌కి చెందిన పిల్లలు లేని దంపతులు వారి బంధువులు, రక్తసంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను దత్తత తల్లిదండ్రులకు అందజేశారు.కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. బంధువులు రక్తసంబంధీకుల నుండి దత్తత తీసుకోదలిస్తే జిల్లా సంక్షేమ అధికారి, కార్యాలయం భగత్‌నగర్ కరీంనగర్‌లో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, ఎల్.సి.పి.ఓ రాజు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే నడుస్తుంది

**- బిజెపి స్టేట్ ఆఫీస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము**

**- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏళ్లు ఏలిన బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ నడుస్తుందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ అన్నారు. బుధ వారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ దాడులు దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని ఏలిన బి ఆర్ ఎస్ ను ప్రజలు బొంద పెట్టారని, దౌర్జన్యాలు దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ కూడా అదే గతి పడుతుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు రాళ్లు కోడిగుడ్లతో దాడి చేయడాన్ని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు పిసిసి మహేష్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి జరిగిన దాడులపై సమాధానం చెప్పాలని, లేకపోతే వారి ప్రోత్బలంతోనే ఈ దాడులు జరిగాయని భావించాల్సి ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికావన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్‌కు రూపాయలు 1,00,116 విరాళం

**సూర్య కరీంనగర్ టౌన్**



శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల 1981 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో దేవళ్ళ శ్రీధర్ కెనడా నుండి వచ్చి తను చదువుకున్న పాఠశా లను చూసి తన వంతు సహాయంగా పాఠశాల అభివృద్ధి కొరకు రూపాయలు 1,00,116 అందించాడు.ఈ కార్యక్రమంలో కోల అన్నా రెడ్డి, గౌరిశెట్టి రమేష్, బొల్లం మధు, చాడ శ్రీనివాస్, కొండపల్లి శ్రవణ్ కుమార్, బద్దం రమేష్, కామారపు చెన్నప్ప, జనగామ జగత్పాల రావు, సాగి వెంకటరమణ రావు, గామినేని రామలింగం, వైద్య దయా సాగర్, గట్టు రవీందర్, ప్రకాష్ రావు, పుర్మ కృష్ణారెడ్డి, రంగు మహేందర్, ప్రేమ్ కుమార్ ముందడ, కమల్ కిషోర్ కర్వా, కాచం రమేష్, కె. భగవాన్ రెడ్డి, సిహెచ్. నగేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి అభినందించారు.

# కరీంనగర్‌ను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

**- కరీంనగర్ శాసనసభ్యులు మాజీ మంత్రి గంగుల కమలాకర్ - నగరంలో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కరీంనగర్ శాసనసభ్యులు మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.బుధవారం నగరంలోని 12వ డివిజన్, 16వ డివిజన్లో వారు పర్యటించి పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మొదటగా 12వ డివిజన్లోని వెంకటేశ్వర కాలని కి సంబంధించిన కమాన్ ను ప్రారంభించారు. అనంతరం సాధారణ నిధులు 27 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి స్థానిక డివిజన్ కార్పొరే టర్ తోటరాములు తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్ మాట్లాడుతూ..మా ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సీఎం అస్యూరెన్స్ నిధులకింద ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయల చొప్పున సుమారు 350 కోట్లు నిధులను విడుదలచేసి. కరీంనగర్ ను అభివృద్ధి చేశారన్నారు.అదేవిధంగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ మరియు స్మార్ట్ సిటీ నిధులతో... కరీంనగర్ ను అభివృద్ధి చేశామ న్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి రాగానే సీఎం అస్యూరెన్స్ నిధులను బంధు చేసిందని తద్వార కరీంనగర్లో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన



వ్యక్తం చేశారు. సీఎం అస్యురెన్స్ నిధులను విడుదల చేసి మధ్యలో ఆగిన పనులను పూర్తిచేయాలని ప్రభుత్వానికి సూచించారు. మా ప్రభుత్వం హయాంలో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి పది ఎకరాల స్థలం కేటాయించామని. ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుని టీటీడీ చైర్మెన్ కూడా కలిసి ఆలయ నిర్మాణం కోసం సహకరించాల్సిం దిగా వారిని కోరమన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఇప్పటికైన స్పందించి ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. అదేవిధంగా కరీంనగర్లో 2016 వ సంవత్సరం నుండి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నామని, అయితే గతి ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మేము చేసే బ్రహ్మోత్సవాలకు అడ్డుపడి బ్రహ్మోత్సవాలు నిర్వహించారని.. ఏ విధంగా బ్రహ్మోత్సవాలు చేశారో ప్రజలకు తెలుసన్నారు. ఈ ఏడు కూడా ఫిబ్రవరి మాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేది ఉన్నందున. ఇప్పటివరకు ఎలాంటి కార్యచరణ చేపట్టకపోవడం శోచనీయమన్నారు. కరీంనగర్ ప్రజలపై రాజకీయ కక్ష సాధించకుండా అభివృద్ధి చేపట్టాలన్నారు. కరీంనగర్లో అభివృద్ధి కుంటుపడిందని.. నగరంలో గతంలో కలోత్సవాలు.. సినిమా విజయోస్తవాలు చేపట్టామని, వాటిని కూడ బంధు చేసిందని ఆవేదన వ్యక్తం చేసారు. కేవలం రాజకీయంగా కక్ష సాధింపు కోసం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ పై కేసు నమోదు చేసిందని. అధికారం ఉన్నదని అంగబలంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు నమోదు చేస్తున్నారని, ప్రభుత్వం మాపై ఎన్ని కేసులు పెట్టిన భయపడే ప్రసక్తి లేదన్నారు. న్యాయస్థానాలపై మాకు అపారమైన నమ్మకం ఉందని, ఈ ఫార్ములా కేసులో కేటీఆర్ కడిగిన ముత్యం లాగా బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గంగుల తో పాటు నగర మేయర్ సునీల్ రావు, నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు, తోట రాములు, బోనాల శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్. - రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలోని రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ప్రతి రైతుకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీర్ ఎస్సారెస్పీ డిఇలు ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆడ్డూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రాజెక్టుల నుంచి సాగునీటి విడుదల,నీటి నిల్వలు, పంట కాల అవసరాలు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని,జిల్లాలో ప్రతి రైతుకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని,ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలను వేగవంతం చేసి రైతుల అవసరాలు తీర్చాలని అధికారులను ఆదేశించారు. అధికారులు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా ప్లాన్ చేయాలని,



వారబంధి ద్వారా జోన్ 1,జోన్ 2 లకు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా విడుదల చేయవలసిన నీటినీ విడుదల చేయాలని, జగిత్యాల ప్రాంతం జోన్ 1 కిందకు రావడం జరుగుతుందని అన్నారు. కొన్ని చోట్ల మోటార్లు పెట్టడం,ఇతరత్రా కారణాలు వలన నీరు అందాల్సినంతక అందడం లేదని,వారబంధీ రోజులను పెంచాలని కూ సూచించడం జరిగిందనీ తెలిపారు. జంగనాల ప్రాజెక్ట్ గురించి అధికారులతో చర్చించడం జరిగిందనీ, గత ప్రభుత్వ పాలకులు వెల్గటూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి దీకొండ వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేయడం జరిగిందని, రంగధాముని పల్లె వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని అడ్లూరి విమర్శించారు. ధర్మపురి నియోజకవర్గంలో గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు రైతులకు ఎక్కడనుండి నీరు అందించాలి, ఎక్కడి నుండి అందిస్తే మేలు జరుగుతుందో అనే విషయాన్ని ఆలోచించలేదని,ప్రస్తుతం రైతాంగానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జోన్ 2 ద్వారా నీటిని అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందని వెల్లడించారు. గోదావరి నది లిఫ్టుల పై ఆధారపడి సాగు చేసుకునే రైతాంగాన్ని ఆదుకునే విధంగా గోదావరిలో ఒక టిఎంసి నీటినీ విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఇట్టి సమావేశంలో రైతుల వారి సూచనలు తీసుకున్నారు. రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అందోళన పడాల్సిన అవసరం లేదనీ, ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం అని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేం దుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, డి ఇ లు ఇంజనీరింగ్, అధికారులు, ఎలక్ట్రిసిటీ, శాఖ అధికారులు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లడ్డు నాణ్యత, పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం తనిఖీ చేశారు. మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశం అనంతరం విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈవో వినోద్ రెడ్డి శాలువాలతో సన్మానించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేయగా, అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం విప్, కలెక్టర్ తదితరులు లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. స్టోర్ రూం, లడ్డూ తయారీకి వినియోగించే పదార్థాలు, నెయ్యి, తయారీ విధానం, పరిసరాలు తనిఖీ చేశారు. రోజు ఎంత నెయ్యి వినియోగిస్తున్నారు, ఎన్ని లడ్డూలు రోజు సిద్ధం చేస్తారు? ఎంత మంది సిబ్బంది పనిచేస్తున్నారో ఆరా తీశారు. లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పూర్తిగా ఆధునీకరించాలని, భక్తుల సంఖ్యకు అనుగుణంగా ప్రసాదం అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యత, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఆలయ ఈవో వినోద్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.





# చెట్టును ఢీకొన్న లారీ

**- క్లీనర్ మృతి.... డ్రైవర్ కు తీవ్ర గాయాలు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**

చెట్టును లారీ ఢీకొని ఒకరు మృతి చెందగా మరోకరికి తీవ్ర గాయాలైన సంఘటన కరీంనగర్ – వరంగల్ జాతీయ రహదారిపై హుజురాబాద్ మండలం మాందాడిపల్లి వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... హుజురాబాద్ మండలం మాందాడిపల్లి వద్ద బుధవారం తెల్లవారుజామున హుజురాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్ లో డ్రైవర్, క్లీనర్ ఇరుక్కుపోయారు. వాళ్లను బయటకు తీసేందుకు హుజురాబాద్ సీఐ తిరుమల్ గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఫైర్ రెస్క్యూ సిబ్బందిని పిలిచి క్రేన్ సహాయంతో లారీని పక్కకు తరలించారు. క్లీనర్ తీవ్ర గాయాలతో ఉన్నాడు. వీరిని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ లారీ క్లీనర్ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురికి తరలించారు. ఈ ఘటన జాతీయ రహదారిపై జరగటం, క్యాబిన్ లో ఇద్దరు ఇరుక్కోవడంతో వారిని తీసేందుకు దాదాపు గంటకు పైగా ఫైర్, పోలీసు సిబ్బంది కృషి చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కాగా క్లీనర్ మృతి చెందగా డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.

# డివైడర్ ను ఢీకొన్న ఆటో

**- కూలీ కి వెళ్తున్న 13 మంది మహిళలకు గాయాలు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం ధర్మరాజు పల్లి క్రాస్ రోడ్ వద్ద బుధవారం తెల్లవారు జామున కూలీలతో వెళ్తున్న ఆటో డివైడర్ ను ఢీకొనగా ఆటో బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న 13 మంది మహిళా కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. కందు గుల గ్రామానికి చెందిన వీరంతా కూలీకి వెళ్తున్నారు. గాయపడ్డ మహిళలను 108 లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కాకతీయ కెనాల్ లో మహిళ మృతదేహం లభ్యం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని కాకతీయ కాలువలో పెద్ద పాపయ్య పల్లె శివారులో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం అయింది. కెనాల్ లో లభ్యమైన మృతదేహం వివరాలు తెలియాల్సి ఉంది. మృతురాలు నీలి రంగు చీర కట్టుకుంది. ఆమె వివరాలు తెలిసినవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శివారులో మండేపల్లి గ్రామానికి చెందిన సురకాని మని తేజ (23) అనే వ్యక్తి విద్యుత్ స్తంభానికి ఢీకొని అక్కడిక్కడే మృతి.మృతునికి భార్య రాధిక,2 సంవత్సరాల కొడుకు రిశీవర్ధన్ ఉన్నారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# సారంగాపూర్ నాయబ్ తహసిల్దార్ బదిలీ

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలం నాయబ్ తహసిల్దార్ లాస్య శ్రీ ని పెగడపల్లి మండల నాయా బ్ తహసిల్దార్ గా బదిలీ చేస్తూ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెగడపల్లి మండల కేంద్రంలో నాయాబ్ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ ను సారంగాపూర్ మండల నాయబ్ తహసిల్దార్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వెంటనే విధుల్లో చేరాలని కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వులు పేర్కొన్నారు.

# దర్గా భూమి అన్యాక్రాంతంపై నిజా నిజాలు నెగ్గు తేల్చాలి

## - రాష్ట్ర ప్రభుత్వానికి సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ విజ్ఞప్తి

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలోని అలుగునూరు శివారు కేబుల్ బ్రిడ్జి ప్రక్కనగల సయ్యద్ బాబా దర్గా భూములు అన్ని అక్రాంతంపై నిజా నిజాలు నిగ్గు తేల్చాలని, దర్గా భూమిని తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ అధ్యక్షుడు, దర్గా పరిరక్షణ కమిటీ నేత హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ లకు మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దర్గా పరిరక్షణ కోసం గత కొద్ది సంవత్సరాలుగా కృషి చేస్తున్న తమపై దర్గా భూమిని ఆధీనంలోకి తీసుకోవాలని కుట్రలు పన్నాగాలు పన్నుతున్న వారు దర్గా పరిరక్షకులపై పోలీసులకు ఫిర్యాదు చేయడం సరికాదన్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన తాము మాత్రం దర్గాను పరిరక్షించేందుకు వెనుకాడబోమన్నారు. దర్గాను పరిరక్షించుటకు తోపాటు దర్గా భూములు అన్ని అక్రాంతం కాకుండా చూసే గురుతరమైన బాధ్యత తమపై ఉందన్నారు. ఒకవైపు కబ్జాలు చేసిన వాళ్లు జైలు పాలవుతుంటే ఇక్కడ మాత్రం భయం లేకుండా, దర్గా కమిటీ మాజీ అధ్యక్షుడైన మాజీద్ అలీతోపాటు భూమిని సర్వే చేయించిన వ్యక్తులు తమపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఆదివారం శా సాహబ్ మొహల్లకు చెందిన కొంతమంది యువకులు షేర్ అలీ బాబా దర్గా ఆవరణలో విందు ఏర్పాటు చేసిన నేపథ్యంలో, దర్గా పరిరక్షకులను సైతం ఆహ్వానించాలని వారి విందును మన్నించి తాము వెళితే, తమ భూమిలో జెండాలు పాతారని దర్గా పరిరక్షకులు అందరిపై, అసత్యాలు వల్లించి ఫిర్యాదు చేయడంపై ముస్లిం సమాజం ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. దర్గా భూమిని దొంగ చాటున సర్వే చేయించిన వాళ్ళు చేస్తున్న ఆరోపణలపై కూలంకషంగా పోలీసు శాఖ విచారణ జరిపించాలని కోరారు. సర్వే చేయించిన వ్యక్తులు ఆరోపణలు చేస్తున్న విధంగా జెండాలు పెట్టారో గుర్తించాలని, దొంగ చాటున ప్రైవేటు వ్యక్తులతో దర్గా భూమిని సర్వే చేయించిన వాళ్లపై విచారణ జరిపించాలని ఆపై బాధ్యులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కమిషనర్ కు, వక్ఫ్ బోర్డు చైర్మన్ కు జిల్లా కలెక్టర్ కు, యూసుఫ్ విజ్ఞప్తి చేశారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**సూర్య, హుజురాబాద్**



ఎన్పీఎస్, సీపీఎస్ విధానాలను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, గౌరవ అధ్యక్షులు కట్ట నాగభూషణాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో టాప్రా డైరీ, క్యాలెండర్ ను తహశీల్దార్ కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టాప్రా అధ్యక్షులు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు కనీసం 15 వేల రూపాయల పెన్షన్ అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నూతన పీఆర్సీని జూలై 2023 నుండి అమలు చేస్తూ నాలుగు డీఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేఖర్, టాప్రా సభ్యులు బోంగోని వెంకటయ్య, సయ్యద్ మునీరుద్దీన్, రావికంటి రామకృష్ణయ్య, చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, సొల్లేటి మల్లారెడ్డి, గొట్టె జమదగ్ని, గంగిశెట్టి సాంబయ్య, తాటిపాముల కనకయ్య, తొటమ్ శ్రీహరి, తాళ్లపల్లి రామకృష్ణ, మునిగంటి రవీందర్, ముక్క మొగిలయ్య, చింత సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తు నమోదు చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు త్వరితగతిన దరఖాస్తు చేసుకునే విధంగా అది కారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం పోస్టు మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు, హస్టల్స్ మరమ్మత్తు పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని జూనియర్, కళాశాల డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ ఫార్మసీ, మొదలగు వివిధ కళాశాలలో చదివే విద్యార్థులకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలను త్వరితగతిన తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు.విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల ను పూర్తి స్థాయిలో వెంటనే సమర్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ తో మాట్లాడి గత సంవత్సరం కంటే 20% అదనంగా స్కాలర్షిప్ కోసం దరఖాస్తులు నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ లో చేపట్టిన మరమ్మత్తు పనులను ఈఈ పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా బీసి అభివృద్ధి అధికారి జి.రంగా రెడ్డి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# జానపద కళలను ప్రోత్సహించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జానపద కళలను ప్రోత్సహించాలని, అందుకు భవిష్యత్తు తరాలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 41వ వార్షికోత్సవ వేడుకలు కళాభారతిలో బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యేండ్ల తరబడి కళాకారులుగా ఉన్నవారు తమకున్న అపార అనుభవంతో భవిష్యత్తు తరాలకు కళను నేర్పించాలని అన్నారు. కళా రంగంలో భవిష్యత్తు తరాలను తయారు చేయాలన్నారు. ఇందుకు యువత ముందుకు రావాలని సూచించారు. ప్రజలు కళలను ఆదరించాలని, జానపదాన్ని కాపాడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు జానపద కళలను వీక్షించేలా చూడాలని సూచిం చారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచేది కళాకారులేనని అన్నారు. కళాకారులకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాముఖ్యత ఇస్తున్నామని తెలిపారు. అనంతరం జానపద వృత్తిలో రాణించిన వారికి కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కారం, యువ పురస్కారాలు, బాల పురస్కారాలు ప్రదానం చేశారు.పలు ప్రాంతాల నుండి హాజరైన కళాకారులు తమ ప్రదర్శనలతో ఆహూతులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటక సమాఖ్య అధ్యక్షులు సదానందం, తెలంగాణ జానపద వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షులు కృపాదానం, తాడూరి కరుణాకర్, వంగ సురేందర్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ముట్టడికి బయలుదేరిన బిజెపి ఎస్టి మోర్చా నేతలు..

## - అడ్డుకున్న పోలీసులు... ఎస్టి మోర్చ నేతల అరెస్ట్

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి బయలుదేరిన బిజెపి ఎస్టీ మోర్చా నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలిం చారు. బిజెపి స్టేట్ ఆఫీసు పై కాంగ్రెస్ గుండాలు దాడిని ఖండిస్తూ బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ పిలుపుమేరకు కరీంనగర్ ఎస్టి మోర్చ నేతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్ల రాజ్ కుమార్ లు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు . కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రౌడీయిజం చేసి ఇలాంటి దాడులు చేస్తామంటే ఊరుకునేది లేదని, మా తడఖా కూడా చూపెడతామని హెచ్చరించారు. బిజెపి కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో మానకొండూరు మండల ఎస్టీ మోర్చ అధ్యక్షులు ఎస్.అనిల్, వెస్ట్ జోన్ అధ్యక్షులు ఇస్లావత్ రవి నాయక్, కె. అవినాష్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఎంపీ పరిధిలో బీజేపీ మండలాధ్యక్షుల నియామకానికి త్రిసభ్య కమిటీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో పార్టీ మండలా ధ్యక్షుల నియామకం విషయంలో పెద్ద ఎత్తున పోటీ నెలకొంది. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఒక్కో మండలానికి పదుల సంఖ్యలో మండలాధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. పలువురు నేతలు తమకే ఇవ్వాలంటూ కార్యకర్తలతో కలిసి వచ్చి పార్టీ పెద్దలపై ఒత్తిడి తెస్తున్నారు. పార్టీ నాయకత్వానికి ఈ వ్యవహారం పెద్ద తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముగ్గురు సీనియర్ నేతలతో త్రిసభ్య కమిటీని నియమించారు. పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా మండలాధ్యక్షుల నియామక ప్రక్రియను చేపట్టాలని త్రిసభ్య కమిటీకి సూచించారు. ఈ కమిటీలో బీజేపీ కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమాల ఆంజనేయులు, సీనియర్ నేత కన్నబోయిన ఓదెలు సభ్యులుగా ఉన్నారు. వీరంతా కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలతోపాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మొత్తం పర్యటించి మండలాధ్యక్షుల పేర్లను ఖరారు చేయనున్నారు. బీజేపీ నియామవళి ప్రకారం... కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 50 మండలాలున్నాయి. ప్రతి మండలానికి పార్టీ అధ్యక్షుడిని నియమించాల్సి ఉంది. ఒకటి, రెండ్రోజుల్లో మండలాధ్యక్షుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర నాయకత్వం ఆదేశించిన నేపథ్యంలో ఇప్పటికే రంగంలోకి దిగిన త్రిసభ్య కమిటీ...యుద్ధ ప్రాతిపదికన మండలాధ్యక్షుల పేర్లను ఖరారు చేసే పనిలో నిమగ్నమైంది.

# మహిళలను అగౌరవ పరిస్తే సహించేది లేదు

## - యూత్ కాంగ్రెస్

**సూర్య, హుజురాబాద్**



మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి అగౌరవ పరిస్తే సహించేది లేదని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎంపీ రమేష్ బిదూరి, ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మలను యూత్ కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్ మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం వచ్చాక మహిళల పట్ల, దళితుల పట్ల అనేక దాడులు జరిగాయని, చట్ట సభలకు వెళ్లే నాయకులు మహిళా ఎంపీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏంటని అన్నారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఓవైపు మహిళలను మేము చాలా గౌరవిస్తామని చెపుతుంటే మరోవైపు బీజేపీ నాయకులు మహిళలను అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. బీజేపీ పార్టీ, రమేష్ బిదూరి వెంటనే ప్రియాంక గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ నుంచి రమేష్ బీదూరిని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు చల్లూరి విష్ణువర్ధన్, రేణుకుంట్ల సందీప్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు బండ నవీన్, శనిగరం తరుణ్ కుమార్, మార్క సురేందర్, చిట్యాల రేవంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్, నవీన్, నరేష్, కొండ్ర నాగరాజు, మోరే అజయ్, నాగరాజు, వంశీ, అజిత్, సంపత్, వినయ్, రాజేష్, చక్రి, అన్వేష్, మధు, అజయ్, ఎండి. రామీజ్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల లో ఈనెల 12న నిర్వహించే స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని "వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శం "అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం విజయానికి తొలిమెట్టు అని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వివేకానందుడు అని కొనియాడారు. "లేవండి మేల్కొనండి గమ్యం చేరేవరకు ఆగకండి", బలమే జీవనం – బలహీనతే మరణం", ఇలాంటి వందల సూక్తులు మనకు ఒక దిక్సూచి లా ఉన్నాయి అందులో కొన్ని మనం ఆచరించిన మన జీవితం ఆదర్శప్రాయంగా ఉంటుందని తెలిపారు.అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వివేకానందుడి పుస్తకం: యువత మేలుకో అనే ప్రత్యేక సంచికను బహుమతిగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏ సి ఓ బి. సంపత్ కుమార్, ఏ ఓ బి. శ్రావణ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి ధనపురి సాగర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వందేళ్ళ చరిత్ర రావాలి.

### - సీపీఐ బలోపేతం దిశగా పార్టీ శ్రేణులు ముందుకు కదలాలి - మాజీఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**సూర్య,చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ మార్క్సిజం సిద్ధాంతల పునాదులపై వర్గ దోపిడీకి వ్యతిరేకంగా అంతరాల్లోని సమాజమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం అని వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీ సిపిఐని మరింత బలోపేతం చేయడానికి పార్టీ శ్రేణులు ముందుకు రావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శుల మరియు ముఖ్యుల సమావేశం మాజీ మండల కార్యదర్శి ఎలగందుల రాజయ్య అధ్యక్షతన జరిగినది.సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన సీపీఐ పార్టీ వందేళ్ల ఉద్యమ చరిత్రలో ఎన్నో విజయాలు సాధించడం జరిగిందని,నిరంతరం వర్గ దోపిడీకి వ్యతిరేకంగా,పెట్టుబడిదారుల




ఆగడాలను ఎదిరిస్తూ శ్రమ దోపిడీని ప్రశ్నిస్తూ కార్మిక ,కర్షక,ప్రజా ప్రయోజనాల కోసం పోరాటాలు నిర్వహిస్తున్నది సీపీఐ అని అన్నారు. సిపిఐ ఆవిర్భవించిన సంవత్సరంలోనే ఈ దేశంలో ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిందని, ఏనాడు కూడా ఆర్ఎస్ఎస్ పేదల పక్షాన పోరాటాలు నిర్వహించలేదని, భూమికోసం భుక్తి కోసం దోపిడీదారుల నుండి విముక్తి కోసం ఆర్ఎస్ఎస్ ఏమాత్రం కూడా కృషి చేయలేదని, హిందుత్వ ఏజెండాతో మనువాద సిద్ధాంతానికి అనుకూలమంగా వ్యవహరిస్తూ ఉండేదని, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో భారతీయ జనతా పార్టీ దేశంలో 11 ఏళ్ల నుండి పరిపాలన కొనసాగిస్తుందని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లకు ముందు అవినీతిరహిత పరిపాలన అందిస్తానని నల్ల డబ్బు వెనక్కు తీసుకువస్తానని అనేక వాగ్దానాలు చేసి విఫలమయ్యారని భారత దేశంలో అవినీతి జరుగుతుందని ఇతర దేశాల వారు పేర్కొంటున్నారంటే మోడీ పరిపాలన ఏ విధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,గూడెం లక్ష్మి,బత్తుల బాబు,మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,ముద్రకోల రాజయ్య ఎలగందుల రాజయ్య,బూడిద సదాశివ, దోనికేన అనిల్,మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ,సీనియర్ నాయకులు గడ్డం రాంరెడ్డి,మాజీ సర్పంచ్ లు గోలీ బాపురెడ్డి ,కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు ఉస్మాన్ పాషా, జంపయ్య,కొమురయ్య,రవి సంపత్,శ్రీనివాస్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఛీ కొట్టిన బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి రాలేదు

### - గారడి వేషాలు, దొంగ నిరసనలు

**సూర్య, జూలపల్లి**

గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు అనే ఆయుధంతో కర్రు కాల్చి వాత పెట్టినట్టు బుద్ధి చెప్పిన ఛీ కొట్టిన బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి రాలేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మండిపడ్డారు. బుధవారం మండలంలోని కాచాపూర్,వడ్కాపూర్, వెంకట్రావు పల్లె గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం బాధపడుతున్నట్లు తామే వ్యవసాయం చేసి పంట పండించి రైతులకు పంచి పెట్టినట్లుగా పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు.గత పది సంవత్సరాల కాలంలో రైతులను, ప్రజలను మభ్యపెట్టి రెండుసార్లు అధికారం చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల అహంకారం, అరాచకాలను అంతం చేయాలని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి పట్టం కట్టడం జీర్ణించుకోక ఇటీవల కాలంలో ఉనికి కోసం పడుతున్న పాట్లు చూస్తే జాలేస్తోందని రాబోయే



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి చాటుకోవడానికి రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయడం, పొలాల్లో నాట్లు వేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు రైతులను,ప్రజలను మభ్యపెట్టి చేస్తున్న నిరసనలు, ధర్నాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్,కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసినందుకా, రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున చెల్లించనున్నందుకా ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఏనాడు రైతుల సంక్షేమాన్ని పట్టించుకోక ధాన్యం కొనుగోలులో తాలు, తప్ప పేరుతో రైతుల రక్తాన్ని తాగినట్లు దోచుకున్న బిఆర్ఎస్ లీడర్లపై ఎమ్మెల్యే విరుచుకుపడ్డారు. గత పాలకులు కేవలం తమ స్వప్రయోజనాల కోసమే అధికారాన్ని వాడుకున్నారని ధ్వజమెత్తారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. ప్రభుత్వంపై ఎన్ని దుష్ప్రచారాలు చేసినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం వారి సంక్షేమం కోసం గ్రామాల అభివృద్ధి కోసం తాను, ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్,సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ దారవేన నరసింహం,కొమ్మ పోచాలు, దుగ్యాల శ్యామ్ రావు, కందుకూరి అంజయ్య, బండి స్వామి, కోరుకంటి సంపత్,దుగ్యాల శ్యామ్ ప్రసాద్ రావు,మహంకాళి అంజయ్య, మల్లెత్తుల కొమురయ్య, కల్లెపల్లి అంజయ్య, లింగయ్య,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

### -మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలతో ఆర్థిక చేయూత -చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**సూర్య, గంగాధర**

పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక శక్తిగా ఎదగడమే కాంగ్రెస్సీ ప్రభుత్వం ధ్యేయం అని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ అభివృద్ధికి ప్రభుత్వం సహకారాన్ని అందజేస్తుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో మరమత్తు పనులను,విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ కాంట్రాక్టు ను స్వశక్తి సంఘాలకు అప్పగించిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గంగాధర మండలంలో నాలుగు ఎకరాల్లో సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మండలంలో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రపోజల్ పంపించాలని తహసీల్దార్ , సూచించారు.జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు గ్రామాల్లో మహిళా సంఘం సభ్యులు సమావే శాలు నిర్వహించుకోవడానికి గ్రామ గ్రామాన అంచలంచెలుగా వివో సంఘ భవనాలను నిర్మిస్తామన్నారు.స్వశక్తి సంఘంలోని మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి చేయూతనందించడానికి ? 10



లక్షల బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,మార్కెట్య కమిటి చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో నాలుగు కొత్త మండలాలను ఏర్పాటు చేయాలి

### - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గంలో కొత్తగా నాలుగు మండలాలను ఏర్పాటు చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఉప్పల్, శనిగరం, వావిలాల, చల్లూరు లను వెంటనే మండలాల ంగా ప్రకటించాలని, ఈ నాలుగు గ్రామాలను మండలా లుగా ప్రకటించేందుకు కావలసిన అన్ని అర్హతలు ఉన్నాయని అన్నారు. దీంతో నియోజకవర్గంలోని ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మండలాల ఏర్పాటుతో నియోజకవర్గ అభివృద్ధి కూడా జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే ఈ నాలుగు గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని ఆయన కోరారు

# ప్రశాంతంగా మున్సిపల్ పాలకవర్గ సమావేశం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ చివరి పాలకవర్గ సమావేశం బుధవారం ప్రశాంతంగా జరిగింది. ఈ సమావేశంలో 53 అంశాలను మున్సిపల్ చైర్ పర్సన్ ప్రతిపాదించగా 53 అంశాలకు పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించారు. పట్టణంలోని ఎల్ఐసీ ఆఫీస్ వద్ద గల పైప్ లైన్ లీకేజీని అరికట్టి ఛాంబర్ ఏర్పాటు చేసేందుకు, మంచి నీటి సరఫరాకు, పారిశుద్ధ్య నిర్వహణ, పారిశుద్ధ్య వాహనాల రిపేర్ వంటి పనులకు నిధులు కేటాయించడానికి ప్రతిపాదించగా పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఇంచార్జి మున్సిపల్ ఏఈ సాంబరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్విని గాంధీ, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. కిషన్ రావు, సీనియర్ సహాయకులు ఎండి. రషీద్ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంక్ సేవలు,ఆన్లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య, చొప్పదండి**



ఆర్నకొండ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్నకొండ శాఖ వారు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంక్ సేవలు, లావాదేవీలు, ఆన్లైన్ మోసాలు, సబ్సిడీలు, లోన్లు పై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.కె. బెనర్జీ కృష్ణ బ్యాంకులలో ఖాతా తెరవడం ఎలా, చెక్ బుక్ లో డీడీలు, లావాదేవీల గురించి విద్యార్థులకు పూర్తిగా వివరించారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థికి బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలని సూచిస్తూ విద్యార్థులచేత అకౌంట్ ఓపెన్ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ బ్యాంక్ మేనేజర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు లక్ష్మణ్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# 15వ తేదీ లోపు ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలి

### - డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈ నెల 15వ తేదీ లోపు ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ అన్నారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శి కి తగు సూచనలు జారీ చేశారు. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని, షెడ్ లో సేగ్రిగేషన్ ను ప్రక్రియ జరిగి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని, ప్లాస్టిక్ లేదా డ్రైవ్ వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కము ను గ్రామ పంచాయతీ ఖాతా నందు జమ చేయాలని ఆదేశించారు. నర్సరీ లో విత్తనాలు త్వరగా డిబ్లింగ్ జరగాలని, వాటర్ ట్యాంక్ లను ప్రతి నెల 01,11,21 తేదీల్లో క్లీనింగ్ చేయాలనీ, ప్రతి రోజూ క్లోరినేషన్ చేయించడం జరగాలని ఆదేశించారు. ఈ ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినచో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వీరి వెంట మండల పంచాయతీ అధికారి కాటం భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ఏ.శంకర్ ఉన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనే ధ్యేయం

## - ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ నిరుద్యోగ యువత కు ఉద్యోగ రూపాకల్పనే తన ధ్యేయమని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాను ముందుంటానని, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ వి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో పట్టభద్రులతో కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ముందుగా కొలనూరు గ్రామం నుండి పెగడపల్లి వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు.శ్రీ సరస్వతి విద్యాలయం, క్రిసెంట్ పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. విద్యారంగం నుండి వచ్చిన తనకు ఉద్యోగ, నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందని, నిరుద్యోగ నిర్మూలనకు ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నానని వెల్లడించారు.ఉద్యోగ, నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలు తెలిసిన విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనని గెలిపిస్తే నిరుద్యోగ యువత గొంతుకగా మండలిలో వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు.గత కొన్ని రోజులుగా ఉమ్మడి 4 జిల్లాల పరిధి లో పర్యటించానని నిరుద్యోగుల సమస్యలు తన దృష్టికి వచ్చాయని వారి సమస్యల పరిష్కారానికి ముందుంటానని, రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని, పట్టభద్రుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని ఇస్తాను స్వయంకృషితో ఎదిగానని అదే పట్టుదలతో కట్టబద్రుల సంక్షేమానికి కుర్చీ చేస్తానని సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

అంతకుముందు వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి ఎన్ ఆర్ టీం సభ్యులు, ముంజాల హరికృష్ణ గౌడ్, గోపగోని మల్లేష్ గౌడ్, టి టి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు తానిపర్తి తిరుపతిరావు, మాజీ సర్పంచ్ ఆరెల్లి రమేష్, రీసెంట్ పాట చాలా కరస్పాండెంట్ ఎండి నజీర్, పలువురు పట్టబద్రులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం:మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులు అయిన అఖిల్ 25000 వెల రూ"లు,శిరీష 24000 రూ"లు,బాలయ్య గౌడ్ 40500 రూపాయల చెక్కులను పంపిణీ చేసిన నాయకులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సబ్బంద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని,అనారోగ్యంతో బాధపడుతున్న వారు స్థానిక నాయకుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ లకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్,డైరెక్టర్ పొన్నాల పరుశురాం, నాయకులు లింగాల భూపతి, సుద్దాల కరుణాకర్, పెద్దూరు తిరుపతి,హరిక రెడ్డి,రాపెల్లి ఆనందం, మోర లక్ష్మీరాజం,గడ్డం మధుకర్, శ్రీరం నరేష్ ,రెడ్డి పరశురాములు,భాగ్య లక్ష్మి,శ్యామల,లక్ష్మి,చెన్నవేని ప్రశాంత్,గట్టు లింగా రెడ్డి,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను ఎదుర్కోలేకే అక్రమ కేసులు..

### - కంచర్ల రవి గౌడ్

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కేటీఆర్ పై కక్ష సాధింపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ కేసులు పెట్టాలని ఏడాదిలో ఆరుసార్లు ప్రయత్నించారని భారత రాష్ట్ర సమితి నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు.సిరిసిల్లలో ని తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సొంత రాజ్యాంగాన్ని అమలు పరుస్తున్నారని ఫార్ములా ఈ కార్ రేస్ తెచ్చి హైదరాబాదును ప్రపంచ పటంలో నిలిపిన కేటీఆర్ ను బదనం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు.ఫార్ములా ఈ రేస్ అత్యంత ప్రతిష్టాత్మక మైనదని దీనిని హైదరాబాదులో నిర్వహించడం రాష్ట్రానికి గర్వకాంణమని, దేశంలో అన్ని రాష్ట్రాలలో తెలంగాణను నెంబర్ వన్ గా నిలిపేందుకు కేటీఆర్ కృషి బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని,పదేళ్లపాటు అద్భుతంగా సాగిన తెలంగాణ అభివృద్ధి ఏడాది కాంగ్రెస్ పాలన వైఫల్యాలను కప్పిపు చ్చుకునేం దుకే సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టారని అన్నారు. అక్రమ కేసులకు బిఆర్ఎస్ పార్టీ,కేటీఆర్ భయపడే ప్రసక్తే లేదని ఎన్ని కేసులు పెట్టినా కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు.ఆరు గ్యారెంటీలు అమలయ్యే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిత్యం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,ముగ్దం అనిల్ గౌడ్,కొడం వెంకటేష్, ముదాం సాయి,కోడి రోహిత్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవం ..

**సూర్య బోయినపల్లి..**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్లా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మన్ ఆదేశానుసారం మోటారు వాహన అధికారి వంశీధర్ బోయినపల్లి మండల కేంద్రం లో రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం వాహనాలకు రోడ్డు భద్రత వారోత్సవాల స్టిక్కర్లను స్వయంగా అతికించారు. మండలం లో గల ఆటోరిక్షా ట్రాక్టర్ సరుకు రవాణా వాహనాల ఒనర్స్ డ్రైవర్స్ కి ప్రయాణము లో తీసుకోవాల్సిన మెలుకువలు బాధ్యతల గురించి వివరించారు. బోయినపల్లి లోమోటారువాహనాల డ్రైవర్స్ తో ప్రతిజ్ఞ నిర్వహించి బాధ్యతను తెలియ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలి, పద్దెనిమిది సంవత్సరాలు నిండి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే వాహనం నడపాలని, ఫోర్ వీలర్ నడుపే సమయములో కారులో ఉన్న వారందరు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమములో రవాణా శాఖ మోటారు వాహనాల తనిఖీ అధికారి జి. వంశీధర్ , ఎస్సై పృథ్వీధర్ గౌడ్,సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ ,కానిస్టేబుల్ ప్రశాంత్ మరియు వాహన యూనియన్ అధ్యక్షులు పెగ్గర్ల సురేష్, వాహన ఓనర్లు పాల్గొన్నారు

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం...

**సూర్య గంభీరావుపేట**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ స్తూపం వద్ద పాలాభిషేకం నిర్వహించారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ స్థానిక నాయకులతో శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే గుర్తుతెలియని దుండగులు చించేసిన విషయం తెలిసిందే. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఫ్లెక్సీ చించేసిన దుండగులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉపకులాల వర్గీకరణ ఏబిసిడి అంశం సుప్రీంకోర్టు తీర్పు అమల్లో భాగంగా వచ్చేనెల ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగ నున్న కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. మాదిగ ఉపకులాల అభ్యున్నతి కొరకు ఎమ్మార్పీఎస్ పునర్నిర్మాణ కమిటీని మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. మండల కన్వీనర్ గా బరుకుటం తిరుపతి కో కన్వీనర్ మిద్దె సత్యనారాయణ ఇరిగి సందీప్ పంగ బాలరాజు జోగు జగన్ నరేష్ గద్దల గణేష్ గుండెల్లి కళ్యాణ్ చింతల సంజు లు ఎన్నికయ్యారు.



## జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య,రాయికల్**



అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డ్ ప్రధానోత్సవాలకు దరఖాస్తులను.ఆహ్వానిస్తున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగాధరి సురేష్ తెలిపారు. అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రథమ భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పులే 194 వ జయంతి,అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా జాతీయస్థాయి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాల్లో గల సామాజిక సేవకులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమం రవీంద్ర భారతి, మెయిన్ హాల్, హైదరాబాద్ లో జనవరి 20 వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ అవార్డ్స్ కు సంఘ సంస్కర్తలు,సినిమా నటులు, ఉపాధ్యాయులు ,రైతులు, విద్యావేత్తలు, ఉద్యమకారులు, కళాకారులు,సాహితీవేత్తలు, జర్నలిస్టులు,నా యవాదులు,కులవృత్తులు,టీవీ కళాకారులు,పండితులు, పురోహితులు, జ్యోతిష్కులు, మిమిక్రీ కళాకారులు, పర్యావరణవేత్తలు, దర్శకులు,(పొడ్యూసర్లు, ప్రొఫెసర్లు, డ్రైవర్లు,కండక్టర్లు,గాయకులు,నాట్య మరియు స్టేజి కళాకారులు, స్టంట్ మరియు కరాటే మాస్టర్లు మరియు ఇతర అన్ని కళలు నైపుణ్యం కలిగిన ప్రతి ఒక్కరు జనవరి 12 వరకు ఫోన్ నెంబర్ కు6302908 528 కు దరఖాస్తు చేసుకోగలరని ఆయన కోరారు.

## నూతన కమిటీ నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ బోయవాడలో గల నగర నాయి బ్రాహ్మణ పొదుపు సహకార సంఘం అధ్యక్షుడిగా సమ్మెట శ్రీనివాస్ నాయి, ప్రధాన కార్యదర్శిగా కొండూరు శ్రీనివాస్ నాయిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎలక్షన్ కమిటీ మెంబర్లుగా నాగవెల్లి రాజేష్ నాయి నిలిగొండ సదానందం నాయి సోన్నాయిల స్వామినాయి నిమ్మగంటి రమేష్ నాయిలు వ్యవహరించారు.మా పైన నమ్మకం ఉంచి మమ్ములను మరోసారి ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానమనీ నూతన సభ్యులు తెలిపారు.

## ప్రజా ప్రభుత్వం కాదు అరాచక ప్రభుత్వం

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి

**సూర్య జగిత్యాల**



ఇది ప్రజా ప్రభుత్వం కాదు అరాచక ప్రభుత్వం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి విమర్శించారు. జగిత్యాల పట్టణంలోని కమలా నిలయంలో బుధవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ నాంపెల్లి బిజెపి పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని ఖండిస్తున్నాం అన్నారు.

అప్రజాస్వామిక ప్రభుత్వం ప్రజల నడ్డివిరిచే ప్రభుత్వం అని దుయ్యబట్టారు. చీమలు పెట్టిన పుట్టలో విష సర్పం దూరింది సంజయ్ కుమార్ పేరుతో అని ఆరోపించారు. కాంగ్రెస్ లో చేరనప్పుడు కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కి ఎలా వెళ్తారు అని ప్రశ్నించారు.రైతన్న చేతులకు సంకెళ్లు వేసిన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, సిరికొండ రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దల గంగరాజం, పట్టణ ఉపాధ్యక్షుడు పవన్ సింగ్, సింగం పద్మ, పుష్ప రెడ్డి, మామిడాల కవిత రాజగోపాల్, పిండేరు శ్రవణ్, మరిపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజుల్లో నారాయణపూర్ కు ఎల్లంపల్లి జలాలు

### -సాగునీరు అందించాలని ఎమ్మెల్యే ను కలిసిన రైతులు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం నారాయణపూర్ జలాశయానికి ఎల్లంపల్లి నీటితో నింపి పంటలకు సాగునీరు అందించాలని గంగాధర గ్రామాల రైతులుఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి నారాయణపూర్ రిజర్వాయర్ కు ఎల్లంపల్లి జలాలను విడుదల చేయాలని కోరారు. నాలుగు రోజుల్లో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్ ను నింపుతామని అధికారులు హామీఇచ్చినట్లు రైతులతో తెలిపారు. వెంటనే స్పందించి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# కవితక్క అంటేనే భయం...అందుకే అనుమతినివ్వని పోలీసులు

## -కాంగ్రెస్ కార్యకర్తల్లా పోలీసులు -అడిగితే ఇవ్వరు అడగకపోతే కేసులంటారు

## -బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

అనుమతి అడిగితే ఇవ్వరు...తీసుకోకపోతే కేసులని భయపట్టిస్తారు...ఇది మంథని నియోజకవర్గంలో జరుగుతున్న పోలీసు వ్యవస్థ నిరంకుశ పాలనని,మంథని నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్ ఆరోపించారు. బుధవారం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథనిలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని విమర్శించారు. అనుమతి అడిగితె ఇవ్వరని సమావేశం అయితే అక్రమంగా కేసులతో వేదిస్తారని పేర్కొన్నారు. సెంటినరీ కాలనీ లో ఈ నెల 9న జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అతిథిగా సమావేశానికి చట్టబద్దంగా అనుమతి కోరితే మంత్రి ఆదేశాల మేరకు పోలీసులు అనుమతి నిరకరించారని తెలిపారు. ప్రతిపక్షాల



గొంతు నొక్కే కుట్రలు జరుగుతున్నాయని, కవితక్క సమావేశానికి అనుమతి నిరాకరించడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు. నియంత పాలన ఎంతోకాలం సాగదని, ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదని హెచ్చరించారు. రేపు నిర్వహించ తలపెట్టిన కవితక్క సభ ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో కాటారం కు కవితక్క వచ్చినప్పుడు ఇలాంటి నిరంకు శపాలనే కాంగ్రెస్ నాయకులు నడిపించారని ఆరోపించారు. శాంతియుతంగా కార్యక్రమాలు చేసుకుంటే కూడా మంథని నియోజకవర్గం లో జీర్ణించుకునే పరిస్థితి లేదని ఆయన ఆరోపించారు. ప్రతి విషయాన్ని మంథని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అనుమతి అడిగితె ఇవ్వరని సమావేశం అయితే అక్రమంగా కేసులతో వేదిస్తారని పేర్కొన్నారు. రేపు నిర్వహించ తలపెట్టిన కవితక్క సభ ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని, పోలీసులు అనుమతి ఇచ్చినా ఇవ్వకపోయినా మరో తేదీని ప్రకటించి తెలంగాణ ఉద్యమ తల్లి విగ్రహానికి భూమి పూజ, బహిరంగ సభ నిర్వహించి తీరుతామని వెల్లడించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ రైతు బంధు సంఘం అధ్యక్షులు మ్యాదరవేణి కుమార్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కాపురబోయిన భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ దామెర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతోపాటు ఆహార పంపిణీ పై పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




మండల విద్యాధికారులు ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు ఫుడ్ పరంగా ఎప్పటికప్పుడు స్కూల్స్ ను విజిట్ చేస్తూ భోజనాన్ని స్టోర్ రూమ్ గదిని తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ఎంఇఓ లతో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయా మండల వారీగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ జెడ్ పి హెచ్ హై స్కూల్ కేజీవీబీ కంప్లెక్ హై స్కూల్లో ఏ బి సి డి కేటగిరి వారిగా పిల్లలలో సి డి కేటగిరి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి రాయడం చదవడం రాని పిల్లలపై ప్రత్యేక తరగతులు తీసుకుంటూ. శ్రద్ధ వహించాలని తెలిపారు. మిడ్ డే మీల్స్ పరంగా ఎంఈఓ లు ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుతోపాటు ఫుడ్ పరంగా ఎప్పటికప్పుడు స్కూల్స్ ను విజిట్ చేస్తూ భోజనాన్ని స్టోర్ రూమ్ గదిని తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్య అధికారి రాము, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎంఈఓ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

**సూర్య- సుల్తానాబాద్**



వ్యవసాయ శాఖ సహకారం తో సా అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో మండలం లోని సుల్తానపూర్ గ్రామ రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సా అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెని ఎండీ సూరజ్ తేజ పోట్లపల్లి మాట్లాడుతూ రైతులకు వరి పంటలో మిథేన్ విష వాయువు, సల్ఫర్ డయాక్సైడ్ గూర్చి తెలియజేస్తూ, దానిని తగ్గించేందుకు రైతులు ఆరు-తడి పద్ధతిలో వ్యవసాయం చెయ్యాలని, దీంతో రైతులకు నీరు ఆదా, తెగుళ్ళు, వేరు కుళ్ళు తెగుళ్ళ తగ్గడం, భూసారం, దిగుబడి పెరగడం,డ్రోన్ వాడకం వల్ల కలిగే లాభం, రైతులకు తక్కువ ఖర్చు తో డ్రోన్ సపోర్ట్. వివిధ లాభాల గురించి రైతులకు వివరించారు. అనంతరం యు వి ఎ - టెక్ కంపెనీ ఎండీ మౌతిక్ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ వరిలో రైతులు ఎరువు వాడకం, ఫెస్టిసైడ్ వాడకం వల్ల వచ్చే కూలీల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పని ముట్లు వాడకం ఎంతో ఉపయోగకరమని అన్నారు. రైతులకు తక్కువ ఖర్చు, తక్కువ శ్రమతో,స్ప్రేయింగ్ డ్రోన్ తో ఫర్టిలైజర్ స్ప్రే చేసుకొని, శ్రమ- ఖర్చు అదా చేసుకోండి. సా అండ్ రీప్ కంపెనీ తో కలసి పనిచేసేందుకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఇవో గణేష్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రావు, ఐతరాజ్ పల్లి మాజీ ఎంపీటీసీ గారు, %ఖూాం% డ్రోన్ కంపెనీ ప్రతినిధులు, సా అండ్ రీప్ కంపెనీ ప్రతినిధి మురళీధర్ , ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లు వెంకటరమణ, వశిష్ట కుమార్, జిల్లా కోఆర్డినేటర్ స్వప్న, హేమంత్, ప్రత్యుష, ఎగ్జిక్యూటివ్ లతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు..

## రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే ధర్నాలు

### - సాహెబ్ హుస్సేన్

**సూర్య, వీణవంక**



రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు, ఆందోళనలు చేస్తోందని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బిఆర్ఎస్ లీడర్లు రోడ్లపైకి వచ్చి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఎందుకు రుణమాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు ఎందుకు చేయలేదని నిలదీశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ కొందరికి త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు. సన్న వడ్లకు బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒడ్డపల్లి కొమురయ్య, కర్ర తిరుపతి రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, జున్నుతుల మధుకర్ రెడ్డి, కంకణాల జగదీష్ రెడ్డి పాల్గొన్నారు.

## నిషేధిత మాంజా దారంలను అమ్మితే చట్టపరమైన చర్యలు

**సూర్య, కోరుట్ల టౌన్**




నిషేధిత మాంజా దారంలను అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ ఐ శ్రీకాంత్ అన్నారు. బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని కిరణా షాపు లలో అమ్మకాలను ఆపడానికి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు. గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయని, ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని ఆయన కోరారు.

## ఆంక్షలు లేకుండా అందరికీ రుణమాఫీ చేయాలి.

**సూర్య సారంగాపూర్**



బ్యాంకులలో వ్యవసాయ రుణాలు గల ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బేషరతుగా రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ మలిదశ ఉద్యమకారులు జగిత్యాల జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ 40 శాతం మంది రైతులకు రుణమాఫీ చేయలేదని వ్యవసాయ ఋణాలు గల రైతులకు ఎలాంటి కొర్రీలు లేకుండా ఋణ మాఫీ చేయాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు బంధు పథకాన్ని నిలిపివేసి రైతు భరోసా పేరిట ఎకరానికి పదిహేను వేల రూపాయలు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. అలాగే కౌలు రైతులకు పెట్టుబడి సాయాన్ని అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తెలంగాణ ఉద్యమకారులు బైరి మల్లేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వోడ్నాల జగన్, సాంబార్ గంగాధర్, మ్యాకల జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మితో ఆర్థిక భరోసా

### - చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య గంగాధర**

కళ్యాణ లక్ష్మి పథకంతో రాష్టంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహానికి ముఖ్యమంత్రి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు..గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.కల్యాణ లక్ష్మి అందజేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రామ్, ఏపిఎం పవన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట సంధ్య ,పడ్నాల రాజన్న , దోర్నాల శ్రీనివాసరెడ్డి, కర్ర విద్యా సాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, పడతపల్లి కిషన్, గునుకొండ బాబు ,చందు, కరుణాకర్ ,మధు, సతీష్ , శంకర్ , మ్యాక వినోద్ ,వేముల అంజి, రామంచ రాజు, తదితరులు పాల్గొన్నారు.



## భూ సేకరణ కోసం కలిగోట లో గ్రామ సభ

**సూర్య - కథలాపూర్**



సూరమ్మ ప్రాజెక్టు కుడి కాలువ పనుల నిర్మాణం కోసం కలిగోట గ్రామంలో ఆర్డీవో జికేందర్ ఆద్వర్యంలో బుదవారం గ్రామ సభ నిర్వహించారు. భూ సేకరణలో భాగంగా రైతుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు . రికార్డుల్లో తప్పులు ఉన్న రైతులు తహశీల్దారు వినోద్ కుమార్ కు దరఖాస్తులను అందజేశారు.ఈ కాలువ నిర్మాణం లో 43 ఎకరాల భూమిని రైతులు కోల్పోతున్నారు.ఈ గ్రామ సభ లో ఆర్ ఐ నగేష్, రెట్కతులు తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదర్శ నగర్ లోని సాన గార్డెన్ లో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు చేతుల మీదుగా మండలంలోని నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్. వి. రావు మాట్లాడుతూ... కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఏర్పాటుయైన అనాతి కాలంలోనే సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ముందంజలో ఉందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర దానం, శరీర దానం కార్యక్రమాలతో పాటు నిరుపేద కుటుంబాలకు ఆపదలో అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, లయన్స్ క్లబ్ సభ్యులు ఇనగంటి భాస్కర్ రావు, చెప్పాల సమ్మయ్య, గుమ్మడి అంజయ్య, మచ్చగిరి రాము, వాలేటి వెంకటేశ్వర్ రావు, వినోద్ కుమార్, సంపత్ రావు, జయ ప్రకాష్ చౌడ, కంకటి శ్రీనివాస్, అతీఫ్, వెంకటేష్, జబ్బర్ ఖాన్, బండ సాయి శంకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి

## - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య జూలపల్లి**

మండలంలోని వెంకట్రావుపల్లె,కాచాపూర్,వడ్కాపూర్ గ్రామాల్లో బుధవారం పలు అభివృద్ధి పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు.వెంకట్రావుపల్లి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో ఆరోగ్య కేంద్రం నిర్మాణం,వడ్కాపూర్ గ్రామంలో రూ.5 లక్షల నిధులతో పద్మశాలి కమ్యూనిటీ భవనం నిర్మాణం, కాచాపూర్ నుండి జూలపల్లి వరకు రూ. 19.80కోట్ల నిధులతో రెండు వరుసల రహదారి నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకుల హయాంలో మండలంలో అభివృద్ధి పనులు ముందుకు సాగగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేసిన జూలపల్లి మండలాన్ని



నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. గత పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధిని మండల ప్రజలకు చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.మండలంలో ఉన్న గ్రామీణ రోడ్లకు పెద్ద ఎత్తున నిధులను సమకూర్చడం జరుగుతుందని,ఇప్పటికే రూ.12 కోట్లతో కాచాపూర్ -నిట్టూరు రోడ్డు పనులు చేపట్టినట్టు తెలిపారు. మండల కేంద్రంలోని హుస్సేన్ మియా వాగుపై నూతన వంతెన నిర్మాణానికి రూ.5 కోట్ల రూపాయల నిధులతో టెండర్ కు ఆహ్వానించడం జరిగిందని రాబోయే సంవత్సర కాలంలో వివిధ రోడ్లను అభివృద్ధి చేస్తానన్నారు. గత పది సంవత్సరాలుగా మండల కేంద్రం నుండి పెద్దపల్లి వరకు శిథిలమైపోయిన రహదారిపై నరకయాతన అనుభవిస్తూ ప్రయాణం చేశామని ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గందు సంజీవ్,సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ దారవేన నరసింహం,కొమ్మ పోచాలు, దుగ్యాల శ్యామ్ రావు, కందుకూరి అంజయ్య, బండి స్వామి, కోరుకంటి సంపత్,దుగ్యాల శ్యామ్ ప్రసాద్ రావు,మహంకాళి అంజయ్య, మల్లెత్తుల కొమురయ్య, కల్లెపల్లి అంజి, లింగయ్య, ఎంపీడీవో పద్మజ, ఎంపీఓ అనిల్ రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజుల కుంట సర్వే పై కాలయాపన చేస్తున్న డివిజన్ సర్వేయర్ కృష్ణ ప్రసాద్

## - ఆర్డీవో ఆదేశాలను తుంగలో తొక్కిన సర్వేయర్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 1411 సర్వే నంబర్ లోని రాజుల కుంట విస్తీర్ణం ఎనిమిది ఎకరాల 13 గుంటల లో ఉన్న కుంట ఆక్రమణకు గురి అవుతుందని ఇటీవల పలు పత్రికల్లో కథనాలు రావడంతో ఆర్డిఓ మన్నె ప్రభాకర్ స్వయంగా అక్కడికి వచ్చి పర్యవేక్షించి ఇరిగేషన్ రెవెన్యూ అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇరిగేషన్ అధికారులకు డివిజన్ సర్వే యర్ రెండుసార్లు సర్వే కొచ్చి చుట్టు పొలాలను పర్యవేక్షించి ఆయా ప్రాంతాలను చూస్తూ కాలయాపన చేయడం తో సమయం వృధా కావడమే కాక ఇటు ఇరిగేషన్ అధికారులకు అటు రైతులు పనులను వదులుకొని రావడంతో ఇబ్బందులకు గురి అవుతున్నమని రైతులు వాపోతున్నారు. ఇరిగేషన్ అధికారులు రాజులకుంటను సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో ఆర్డిఓ మన్నె ప్రభాకర్,ఆదేశాలతో రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు రాజుల కుంటకు సంబంధించిన మ్యాప్లను బుధ



వారం ఉదయం 10:30 కు ఇరిగేషన్ అధికారులు రైతులు రాజుల కుంట వద్దకు చేరుకున్నారు. డివిజన్ సర్వేయర్ ఎంతకు రాకపోవడంతో విసుగెత్తిన రైతులు ఇరిగేషన్ అధికారులు చరవాణి లో సంప్రదించాలని ప్రయత్నం చేశారు. చేసినా గాని లిఫ్ట్ చేయకపోవడం తో విసిగిపోయారు. మధ్యాహ్నం ఒకటిన్నర ప్రాంతంలో డివిజన్ సర్వేయర్ కృష్ణ ప్రసాద్ అక్కడికి చేరుకున్నారు, ఇరిగేషన్ అధికారి భాను ప్రకాష్ రెడ్డి, ఎఫ్ టి ఎల్ లెవెల్ లో మార్కింగ్ వేద్దామని అనుకుంటే సర్వేయర్ కృష్ణ ప్రసాద్ అందుకు ససమిరా అంటూ ఇది పట్టా భూమి ఇది కుంట ఇక్కడ నుంచి కాదు అని చెప్పి కట్ట వెనుక వైపు ఉన్న పొలాల వైపు రైతులను మళ్లించి కాలయాపన చేస్తూ చుట్టూ తిప్పి పొలాల హద్దులు చూపడం తో రైతులు కంగు తిన్నారు, రాజుల కుంట సర్వే చేయమని అధికారులు ఆదేశాలిస్తే పొలాల హద్దులు చూపడం ఏమిటంటే రైతులు ప్రశ్నించారు.దానికి సంబంధించిన భూమిని సర్వే చేయాలనీ ఆర్డీవో మన్నే ప్రభాకర్ డివిజన్ సర్వేయర్ ను నియమిస్తే ,ఇప్పటికి వరకు రెండు సార్లు వచ్చిన రాజుల కుంట సర్వే పై ఎలాంటి ముందడుగు పడలేదని రైతులు ఆరోపిస్తున్నారు.

**సర్వేయర్ కృష్ణ ప్రసాద్ కు సూర్య మేజర్ న్యూస్**

**వివరణ కోరగా:**

రాజుల కుంట ను బుధవారం నాడు ఫిజికల్ సర్వే చేశామని తెలిపారు. అక్కడక్కడ గుర్తులు పెట్టి హద్దులు చూపామని , రాజుల కుంట సర్వే చేయాలంటే డిజిటల్ సర్వేతో సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ జాయింట్ సర్వేలో ఇరిగేషన్ భాను ప్రకాష్ రెడ్డి , మండల సర్వేయర్ కరుణాకర్, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్లు రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# బాల నృత్య కళాకారిణి అంజనశ్రీ కి గాన కోకిల నంది పురస్కారం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మకంటి అంజనశ్రీకి గాన కోకిల కళానికేతన్ 32వ వార్షికోత్సవ సందర్భంగా గాన కోకిల నంది పురస్కారం అందజేశారు.ఈ సందర్భంగా అమె చేసిన శాస్త్రీయ నృత్యం అందరినీ ఆకట్టుకుంది. దివ్యాంగు రాలైన బొమ్మకంటి అంజనశ్రీ శాస్త్రీయ, కూచిపూడి నృత్యాన్ని నేర్చుకొని జాతీయ,రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు అందుకున్నది.అలాగే డిసెంబర్ 3న ప్రభుత్వపరంగా రాష్ట్రీయ అవార్డు అందుకున్నది.మంగళవారం గాన కోకిల కళానికేతన్ 32వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల టౌన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో బొమ్మకంటి అంజనశ్రీకి మున్సిపల్ చైర్మన్ ఆడువాళ్ళ జ్యోతి,గానకోకిల కళానికేతన్ గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమణ తనయుడు కార్తీక్, అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్, టీవీ సూర్యం,కొండలరావులు అందజేశారు.అవార్డుకు ఎంపిక చేసిన అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్, గానకోకిల కళానికేతన్ బృందానికి అంజనశ్రీ తల్లిదండ్రులు బొమ్మకంటి నాగరాజు-గౌతమిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూట్యూబ్ స్టార్స్ పుష్ప2 సింగర్ లక్ష్మి,ఓ పిల్లగా వెంకటేష్ ఫేమ్ పూజ నాగేశ్వర్,లాస్య స్మైలీ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు ముఖేష్ చంద్రకార్ హత్యను తీవ్రంగా ఖండించిన EVS NGOSఫౌండేషన్ చైర్మన్ ఇరికి మహేష్.

**సూర్య యైటింక్లైన్ కాలనీ**




ఛత్తీస్గఢ్ రాష్ట్ర గిరిజన ప్రాంత బిడ్డల మనేలలు పొందిన రిపోర్టు ముఖేష్ ను కాంట్రాక్టులు కిడ్నాప్ చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న గిరిజన ప్రాంతాలలో పుట్టిన చదువుకోని సమాజం కోసం భాధ్యత గల రిపోర్టు గా ముఖేష్ చంద్రకార్ అనేక ప్రజా సమస్యలపై రాజకీయ సామాజిక సాంస్కృతిక అంశాలను వెల్లడిసూతన పాతికేయ వృతిని నిర్వహించిన వ్యక్తి అని దండకారణలో 120 కోట్లు రోడ్డు నిర్మాణం లో కోట్లు రూపాయలు ప్రక్క దారి పట్టిన నాణ్యత ప్రమాణాలు పై సుదీర్ఘ వార్తలు రాసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పాపానికి కాంట్రాక్టు కిడ్నాప్ చేసి హత్య చేయడాని తీవ్రంగా ఖండిస్తూ ఈ విషాద సంఘటనలో ముఖేష్ చంద్రకార్ కుటుంబ సభ్యులకు సన్నిహితులకు జర్నలిస్టులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపాని తెలియజేస్తూ రిపోర్టుల రక్షణ చట్టం కేంద్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసురావలి అన్ని వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత సమాజంలోని అన్ని వర్గాల పై వుంది అని తెలియజేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు కార్యక్రమాలో సాగంటి శంకర్, యాదగిరి తిరుపతి, మారెలి చిన్న , రాజిరెడ్డి, మాడిపలి సాగర్,ఆరెలి ప్రశాత్ గౌడ్, కిశోర్ , అశోక్, శేఖర్ , శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో యువత పెద్ద ఎత్తున పోటీ చేయాలి

**సూర్య కొత్తపల్లి**

స్థానిక సంస్థల ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో యువత పెద్ద ఎత్తున ముందుకు వచ్చి పోటీ చేసి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో రాజకీయాలలో అడుగుపెట్టి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటి అభివృద్ధిలో దూసుకు వెళ్లే విధంగా యువత పోటీలో ఉండాలని కోరారు. ఎన్నికలలో పోటీ చేసే యువతకు బీసీ రాజ్యాధికార సమితి సంపూర్ణ మద్దతిస్తుందని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లు సత్తా చాటాలి

**సూర్య కొత్తపల్లి**

స్థానిక సంస్థలలో బీసీలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలు రాజకీయంగా మరింత ముందుకు వెళ్లాలంటే భవిష్యత్తులో ప్రతి ఒక్క బీసీ నాయకుడు అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించాలని కోరారు. మహనీయులు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అనుమల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**సూర్య, హుజురాబాద్**

ఎన్పీఎస్, సీపీఎస్ విధానాలను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, గౌరవ అధ్యక్షులు కట్ట నాగభూషణాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో టాప్రా డైరీ, క్యాలెండర్ ను తహశీల్దార్ కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టాప్రా అధ్యక్షులు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు కనీసం 15 వేల రూపాయల పెన్షన్ అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నూతన పీఆర్సీని జూలై 2023 నుండి అమలు చేస్తూ నాలుగు డీఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేఖర్, టాప్రా సభ్యులు బోంగోని వెంకటయ్య, సయ్యద్ మునీరుద్దీన్, రావికంటి రామకృష్ణయ్య, చీకట్ల సమ్మయ్య, మండల వీరస్వామి, సొల్లేటి మల్లారెడ్డి, గొట్టే జమదగ్ని, గంగిశెట్టి సాంబయ్య, తాటిపాముల కనకయ్య, తౌటమ్ శ్రీహరి, తాళ్లపల్లి రామకృష్ణ, మునిగంటి రవీందర్, ముక్క మొగిలయ్య, చింత సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను అగౌరవ పరిస్తే సహించేది లేదు

### - యూత్ కాంగ్రెస్

**సూర్య, హుజురాబాద్**

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి అగౌరవ పరిస్తే సహించేది లేదని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎంపీ రమేష్ బీదూరి, ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మలను యూత్ కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్ మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం వచ్చాక మహిళల పట్ల, దళితుల పట్ల అనేక దాడులు జరిగాయని, చట్ట సభలకు వెళ్లే నాయకులు మహిళా ఎంపీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏంటని అన్నారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఓవైపు మహిళలను మేము చాలా గౌరవిస్తామని చెపుతుంటే మరోవైపు బీజేపీ నాయకులు మహిళలను అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. బీజేపీ పార్టీ, రమేష్ బిదూరీ వెంటనే ప్రియాంక గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ నుంచి రమేష్ బీదూరిని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గందు ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు చల్లూరి విష్ణువర్ధన్, రేణుకుంట్ల సందీప్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు బండ నవీన్, శనిగరం తరుణ్ కుమార్, మార్క సురేందర్, చిట్యాల రేవంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్, నవీన్, నరేష్, కొంద్ర నాగరాజు, మోరే అజయ్, నాగరాజు, వంశీ, అజిత్, సంపత్, వినయ్, రాజేష్, చక్రి, అన్వేష్, మధు, అజయ్, ఎండి. రామీజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి స్థాపించబడ్డ సొసైటీలు

**- కేడిసిసిబి చైర్మన్ కొండూరి రవీందర్ రావు**

**- గాలిపల్లిలో ప్యాక్స్ నూతన కార్యాలయ భవనాన్ని, రేపాక, కందికట్కూరు లో గోదాంలను ప్రారంభించిన కొండూరి**

**సూర్య, ఇల్లంతకుంట**





రైతుల కోసం సహకార సంఘాలు రైతు సభ్యుల సౌకర్యర్థమే సొసైటీలు స్థాపించబడ్డాయని కేడిసిసిబి, నప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని గాలిపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన కార్యాలయ భవనాన్ని కొండూరి రవీందర్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రవేశం చేశారు. ప్రత్యేక పూజలు, చైర్మన్ చాంబార్ లో చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి,వైస్ చైర్మన్, డైరెక్టర్లను వారి వారి కేటాయించన కుర్చీల్లో ఆశీనులయ్యారు. అనంతరం ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశం లో చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రవీందర్ రావు మాట్లాడుతూ గాలిపల్లి గ్రామానికి మరువలేని చరిత్ర స్వర్గీయ బద్ధం ఎల్లారెడ్డి పోరాటానికి పెట్టింది పేరన్నారు. గాలిపల్లి సొసైటీ ని విలీనం కాకుండా మాజీ చైర్మన్ సింగిరెడ్డి మాధవరెడ్డి జాగ్రత్తగా వ్యవహరించడం వల్లనే సొసైటీ నిలిచి, రైతుల ఐకమత్యంతో నేడు అమోఘంగా అభివృద్ధి బాటలో కొనసాగుతూ, రానున్న రోజుల్లో మరింత రైతులకు, ప్రజలకు



చేరువయ్యేలా సొసైటీ ద్వారా విస్తృతస్థాయిలో మరిన్నీ కార్యకాలపాలు చేపట్టాలని కోరారు. వ్యవసాయం, పంటలపై ఎలాంటి లాభపేక్షణ లేకుండా చూస్తూ రైతులకు సౌలభ్యంగా వుండేందుకే సహకార సంఘాలు విస్తరంప జేసేందుకే పెట్రోల్, డీజిల్ బంకు, గ్యాస్ పిల్లర్ లను, విత్తనాలు, ఎరువులు, కామన్ సెంటర్ ల ద్వారా 26 రకాల సేవలను మీ సేవ కేంద్రలా తీరుగా 300 రకాల సేవలు అందించే ఆస్కారం వుంటుందని తెలిపారు. సహకార సంఘ బ్యాంకు లో డిపాజిట్లో 28 శాతం ఇస్తుందని, సభ్యుల కు పంట రుణాలను 7 శాతం కే అందిస్తుంద న్నారు. ఆధునిక పద్ధతి ద్వారా వ్యవసాయం చేసే విధంగా సొసైటీ లద్వారా డ్రోన్ లు వున్నట్లు, నానో ఫెస్టిసైడ్ విదానం రానున్నందున రైతులపై భారం తగ్గనుందని, వ్యవసాయం సులభతరం కానుందన్నారు. రైతుల సహాయ సహాకారం తో ఏవిధంగా అయితే అంకాపూర్ రైతుల సొసైటీ మాదిరిగా అన్నీ విధాలా మార్కెట్ ధరలను రైతులే నిర్ణయించు కుని విక్రయాలు జరుపుకొని అభివృద్ధి సాదిస్తున్నారని, అదే విధంగా కేరళ లో సొసైటీల ద్వారా దహన సంస్కారాలను ప్యాకేజి లు చేసుకుని నిర్వహిస్తు లాభాలు గడిస్తున్నట్లు తెలిపారు. గాలిపల్లి లో సొసైటీ లో బ్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు, రిజర్వు బ్యాంకు కంట్రోల్ లో వున్నట్లు,అనుమతి కి వచ్చే సమయంలోనే కరోనా వైరస్ రావడం పట్ల కొంత జాప్యం జరిగిందని వివరించారు. 100 బ్యాంకు లకు విస్తరంపజేయాల్సి వుండగా మరో 15 బ్యాంకులు వున్నట్లు, గాలిపల్లి బ్యాంకు ఏర్పాటు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్యాక్స్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను శాలువలు కప్పి సన్మానం చేశారు. ఈ సమావే శంలో కేడిసిసిబి డైరెక్టర్ అలువాల కోటి, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసిడైరెక్టర్ అయ్య న్నగారి సత్య రెడ్డి, మాజీ చైర్మన్లు మల్లుగారి ఆనందరెడ్డి,సింగిరెడ్డి మాధవరెడ్డి,పులుగారి చంద్రా రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు చిట్టీ రాంరెడ్డి, బట్టు శాంత, బద్ధం లచ్చవ్వ,వెంకట రాంరెడ్డి, మనో హర్ రెడ్డి, గడ్డమీది నాగలక్ష్మి, నారాయణ రెడ్డి, మద్కాడి రవి, జెట్టి దుర్గయ్య, సి ఇ ఓ నంది మల్లేశం, ఏఎస్ఓ భూంరెడ్డి, సిబ్బంది హరీష్, నాగరాజు, రైతులు, సభ్యులు, గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజ్ అభివృద్ధికి కృషి

**- ఎమ్మెల్యే విజయరమణ రావు**

**సూర్య- సుల్తానాబాద్**



గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తన వంతు సహకారం అందిస్తానని, జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు 45 రోజులపాటు తన సొంత ఖర్చు లతో నిర్వహిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా గ్రామీణ ప్రాంతం నుంచి ఉదయం పూట కాలేజీకి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కష్టంగా మారిందని అధికారులు తన దృష్టికి తీసుకురావడంతో తాను ఈ కార్యక్ర మాన్ని చేపట్టానని అన్నారు. ఈ కాలేజీ పూర్వ విద్యార్థిగా తాను ఈ స్థాయి కి ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి సేవా కార్య క్రమాలు చేపట్టడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు విజయరమణ రావు గారు తెలి పారు. కాలేజ్ అభివృద్ధిలో భాగంగా హై స్కూల్ విభాగం కు నూతన భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. ఎంసెట్, నీట్ పరీక్షలకు సన్నద్ధం అయ్యే స్టూడెంట్స్‌కు అవసరమైన పుస్తకాలను అందిస్తానని తెలిపారు .విద్యార్థులు చదువులతో పాటు క్రీడలు ఇతర అన్ని రంగాల్లో రాణించడం గర్వంగా ఉందన్నారు. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించేందుకు స్టూడెంట్స్ కష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ప్రిన్సిపాల్, లెక్చరర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పిసిసి కార్యవర్గ సభ్యుని ఆధ్వర్యంలో గుంతల పూడ్చివేత

**సూర్య - కథలాపూర్**



వేములవాడ – కోరుట్ల రహదారి పోసాని పేట, తాండ్రియాల మద్య గల రొడ్డు గుంతలను పి సి సి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య ఆధ్వర్యంలో బుదవారం గుంతలను పూడ్చారు. ఆర్ అండ్ బి అధికారులు ఈ రోడ్డు లో ఎన్నో యాక్సిడెంట్లు జరిగిన పట్టించుకోవడం లేదని, ఇటీవల ఆ గుంతలలో ద్విచక్ర వాహన దారులు పడి దవాఖాన పాలయ్యారని, వారు పట్టించుకోవడం లేదని తానే యాక్సిడెంట్ల నివారణకు కోసం గుంతలను పూడుస్తున్నమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాగండ్ల రమేశ్ గౌడ్, పలువురు యువకులు ఉన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బాబాజీ కాలనీ,పలు గ్రామాలలో ఎన్ ఆర్ ఇజిఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనులు, వివేకానంద,రెడ్డి కాలనీలలో ఎస్డిఎఫ్ నిధుల నుండి మంజూరైన హైమాస్ లైట్లను ఏఎంసీ చైర్మన్ వేల్మల స్వరూప తిరుపతిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిధుల మంజూరుకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ శైలజ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి,కాంగ్రెస్ నాయకులు హారిక రెడ్డి,సుద్దాల కర్ణాకర్,మోర లక్ష్మీ రాజం,రాపల్లి ఆనందం, పరశురాములు,ప్రశాంత్,మారయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## టి.టి.యు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా యాద రవి నియామకం

**సూర్య, ఇల్లంతకుంట**



తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి.టి.యు) రాజన్న సిరిసిల్ల జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా యాద రవి ని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి బుధవారం ప్రకటనలో తెలిపారు.యాద రవి ప్రస్తుతం ఇల్లంతకుంట మండలం గాలిపల్లి ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రా ఉపాధ్యాయునిగా పనిచేస్తు న్నారు. సంఘ బలోపేతం మరియు విద్యారంగా సమస్యల పరిస్కారం కోసం తన వంతు కృషి చేస్తానని యాద రవి తెలి పారు.తన నియమకానికి సహకరించిన జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలి పారు.గాలిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల పావని, ఉపాధ్యా యులు రవికి అభినందనలు తెలిపారు.

## అనారోగ్య బాధితులకు ఆర్ధికంగా అండ

**- పలు బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ప్రభుత్వ విప్, కలెక్టర్**

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలకేంద్రానికి చెందిన కంసాని మహేశ్ కుమార్తె సమంత కొద్దిరోజులుగా బోన్ క్యాన్సర్ తో బాధ పడుతున్నారు. దవాఖానలో చికిత్స అందించేందుకు చేతిలో డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు.తమ వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు వారు బుధవారం విన్నవించారు.వారి సమస్యలపై వెంటనే చలించి తక్షణ ఆర్థిక సహాయం కింద కంసాని మహేశ్ కుమార్తె సమంతకు రూ.లక్ష చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు.తమకు సహాయం అందించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు కృతజ్ఞతలు తెలిపారు.

## సిరిసిల్ల ఆర్డీవోగా సైదులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల రెవెన్యూ డివిజనల్ అధికారిగా సైదులు నియామకమయ్యారు. బుధవారం రాష్ట్రంలోని పలువురు ఆర్డీవోలను ప్రభుత్వం బదిలీ చేసింది. ప్రస్తుత సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి కీసరకు బదిలీ కాగా, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సైదులు సిరిసిల్లకు రానున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగ పేట గ్రామ సమీపాన ప్యాసింజర్ ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి చెందాడని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయము జమ్మికుంట నుండి ప్రయాణికులతో గోదావరిఖని వైపు TS 22 T 7240 నెంబర్ గల ఆటోలో ఆటో డ్రైవర్ చొక్కారపు శ్రీనివాస్ (62) బయలుదేరాడు. మార్గమధ్యలో మంగపేట సమీపాన ఊర కుక్క ఎదురుగా రావడంతో ప్రమాదవశాత్తు ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమా దంలో డ్రైవర్ శ్రీనివాస్‌కు తలకు, కాలుకు తీవ్ర గాయాలు కాగా ప్రథమ చికిత్స కోసం స్థానిక కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శ్రీనివాస్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు తెలిపారు. అదే ఆటోలో ప్రయాణిస్తున్న ముక్కిరి రాయమల్లు, అతని భార్య భాగ్యకు బలమైన గాయాలయ్యాయి. ఈ మేరకు మృతుడు శ్రీనివాస్ కుమారుడు అఖిలేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ వివరించారు.

## మండల పరిషత్ కార్యాలయంలో తనిఖీ చేసిన సీఈఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కాకరల నరేంద్ర బుధవారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామగిరి మండలం పరిధిలో జిల్లా పరిషత్ నిధులతో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ రికార్డులను పరిశీలించి, తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బద్రి శైలజా రాణి, సూపరింటెండెంట్ దేవరకొండ ఉమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశోధనలు వ్యాపార పారిశ్రామిక సామాజిక అభివృద్ధికి తోడ్పడాలి

## - కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కళాశాలలు పరిశోధనా కేంద్రాలుగా పరిణమించాలని, పరిశోధనా ఫలితాలను క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా చూడాలని, UPI చెల్లింపుల్లో భారత దేశం అగ్రగామిగా ఉందని UPI ఆలోచన ఒక చిన్న పరిశోధనా పత్రం ద్వారా పుట్టినదే అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పరిశోధన ద్వారా కనుగొన్న అంశాలు వ్యాపార వాణిజ్య సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ అటనామస్ కళాశాల కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆర్థిక సహకారంతో, ఆచార్య కల్వకుంట రామకృష్ణ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ చాలెంజెస్ ఇన్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి హాజరయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రం లో సెమినార్ ఇంత పెద్దగా జరగడం గొప్ప విషయమని, ఇది ఎస్ఆర్ఆర్ కళాశాల విశ్వసనీయతకు పరిశోధనలకు అద్దం పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందిని అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ కళాశాలల్లో మునుముందు అన్ని విషయాల్లో సెమినార్లు నిర్వహిస్తామని తెలియ జేశారు. ఈ సదస్సు నిర్వహణ కార్యదర్శి డాక్టర్ ఎం మల్లా రెడ్డి మాట్లాడుతూ రెండు రోజులు జరిగిన ఈ సదస్సులో దేశవ్యాప్తంగా సుమారు 146 మంది ఔత్సాహిక పరిశోధకులు రిజిస్ట్రేషన్ చేసుకుని పత్రసమర్పణ చేశారన్నారు. ఒమన్ నుంచి కూడా ఆన్లైన్ లో పత్ర సమర్పణ చేశారన్నారు. ఇట్టి కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ పరిశోనల పట్ల ఆసక్తి కనబరచాలని సూచించారు.ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఎల్ ఐ సి సీనియర్ మేనేజర్ S V ప్రసాద్ రావు మాట్లాడుతూ బీమా రంగం చాలా మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. రెండు రోజుల సెమినార్ లో బీమా రంగానికి కూడా స్థానం కల్పించడం సంతోషాన్నిచ్చింది అన్నారు.ఈ సందర్భంగా కాంపెల్లి అభిరామ్, డా. కంచు తిరుపతి, డా.ఆర్ కిరణ్ కుమార్, డా. ఆర్. వెల్ విజి లను ఉత్తమ పరిశోధనా పత్ర సమర్పకులుగా అవార్డులకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ శ్రీ పి.నితిన్, శ్రీ టి.రాజయ్య, సెమినార్ నిర్వహణ కార్యదర్శి డాక్టర్ మల్లారెడ్డి గౌరవ అతిథులుగా డా. కే సురేందర్ రెడ్డి, అధ్యాపకులు టి. శ్రీనివాస్ స్టాఫ్ క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మరియు వివిధ శాఖల అధిపతులు, వివిధ కళాశాలల పరిశోధకులు, బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఇండియా వైపు శరవేగంగా దూసుకుపోతున్న భారత్

## -ఎస్సార్ కళాశాలలో ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ చాలెంజెస్ ఇన్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ పై రెండు రోజుల జాతీయ సదస్సు

**సూర్య కొత్తపల్లి**



కోవిడ్ తర్వాత భారత్ డిజిటల్ ఇండియా వైపు శరవేగంగా దూసుకుపోతుందని, దానిలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ పాత్ర అత్యంత కీలకమని శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ పటనామస్ కళాశాల కామర్స్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆర్థిక సహకారంతో, ఆచార్య కల్వకుంట రామకృష్ణ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ చాలెంజర్స్ ఇన్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ రెండు రోజుల జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసి సదస్సు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా 140 పరిశోధన పత్రాల అబ్స్ట్రాక్టతో రూపొందించిన సవనీర్ ను కళాశాల ప్రిన్సిపల్ ఇతర అతిథుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుదేశిస్తూ మాట్లాడుతూ భారతదేశం నేడు డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తుందని, యాచకుల నుండి దేవాలయం హుండీ వరకు ఈ కామర్స్ డిజిటల్ చెల్లింపులే జరుగుతున్నా యన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ అధ్యాపకులు అందరూ పరిశోధన పట్ల ఆసక్తి పెంచుకుంటూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలన్నారు.జాతీయ సదస్సు వైస్ చైర్మన్ శ్రీ టి రాజయ్య మాట్లాడుతూ భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఈ జాతీయ సదస్సుకు పరిశోధన పత్రాలు వచ్చినట్లు వీటిని అంతర్జాతీయ జర్నలు ప్రచురించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సు నిర్వహణ కార్యదర్శి డాక్టర్ ఎం మలారెడ్డి మాట్లాడుతూ రెండు రోజులు జరిగే ఈ సదస్సుకి దేశవ్యాప్తంగా సుమారు 180 మంది ఔత్సాహిక పరిశోధకులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి కీలకోపన్యాసకుడీగా, కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ఆచార్య బి రాజశేఖర్ మాట్లాడుతూ కామర్స్ మరియు వ్యాపార నిర్వహణ రంగంలో వస్తున్న అధునాతన పోకడలను వివరిస్తూ వాటిలో వచ్చే సవాళ్లను ఎదుర్కోవడానికి మార్గాలను సూచించారు. వాణిజ్య వ్యాపారంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ బ్లాక్ చైన్ టెక్నాలజీస్ ఉపయోగించి వ్యాపార కార్యకలాపాలను సులభంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగానికి చెందిన ఆచార్య ప్యాట్రిక్ ఆంథోనీ ఈ కామర్స్ లోని అధునాతన పోకడలు మరియు సవాళ్లు అనే అంశంపై మాట్లాడుతూ హైబ్రిడ్ కామర్స్ హెడ్లెస్ కామర్స్ సోషల్ కామర్స్ ఏఆర్ వీఆర్ వంటి వివిధ అంశాలపై ఉపన్యసించారు. ఆ తర్వాత నిర్వహించిన మరొక సదస్సులో శాతవాహన విశ్వవిద్యాలయ కామర్స్ మరియు మేనేజ్మెంట్ విభాగ ప్రిన్సిపల్ డాక్టర్ డీ హరికాంత్ మాట్లాడుతూ భీమా రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఆటోమేషన్ ఇన్సూర్ టెక్ మరియు బ్లాక్ చైన్ టెక్నాలజీని ఉపయోగించి బీమా క్లేములు ఏ విధంగా పరిష్కరిస్తున్నారనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ పి.నితిన్, శ్రీ టి.రాజయ్య, అతిథులుగా డా. కే సురేందర్ రెడ్డి, సదస్సు నిర్వహణ కార్యదర్శి డాక్టర్ మల్లారెడ్డి అటనామస్ సమన్వయకర్త డాక్టర్ వి శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ ఆర్ రామకృష్ణ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ హర్జోత్ కౌర్, డాక్టర్ బి నరేష్ డాక్టర్ అర్జున్, ఎం శిరీష టి అరవింద్ వివిధ శాఖధిపతులు, బోధన బోధ నేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా న్యాయవాది గాదం స్వామి తేజ నియామకం

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా గాదం స్వామిని కరీంనగర్ జిల్లా అధ్యకులు మానకొండూర్ శాసనసభ్యులకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తనమీద నమ్మకంతో రెండవసారి నియమించినందుకు గాను జిల్లా అధ్యకులు మానకొండూర్ శాసనసభ్యులకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారికి ధన్యవాదాలు తెలిపుతూ తన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికలో పార్టీ విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు తన ఎంపికకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఆర్జీ-2 జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయం లోని జీఎం ఛాంబర్ నందు ఏరియా జనరల్ మేనేజర్ బండి.వెంకటయ్య సింగరేణి సంస్థ-2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం విడుదల చేసి ఉద్యోగులకు అందజేశారు. నూతన సంవత్సర క్యాలెండర్ ను విడుదల చేసిన అనంతరం ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,మన ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించి ఏరియాను ముందు వరుసలో నిలపాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు & ప్రాజెక్ట్ అధికారి సుంకరి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, డీజీఎం పర్సనల్ & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్ మరియు ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు పాటుపడాలి

## - ఒక సంఘంగా ఏర్పడడం అభినందనీయం
## - ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు పాటుపడాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు అన్నారు. సెంటినరీ కాలనీలోని పన్నూరు సాయిరాం గార్డెన్ లో బుధవారం విశ్రాంత సింగరేణియుల సంక్షేమ సంఘం సమావేశంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశ్రాంత ఉద్యోగులు ఒక కమిటీగా ఏర్పడి సమాజ సేవకు ఉపయోగపడేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. 30 నుండి 40 సంవత్సరాలు సింగరేణిలో కష్టపడి ఈ ఊరిని విడిచి వివిధ ప్రాంతాలలో ఉంటున్న విశ్రాంత ఉద్యోగులందరినీ ఒకే తాటిపైకి తేవడం మంచి పరిణామం అన్నారు. ప్రతి సంవత్సరం విశ్రాంత ఉద్యోగులందరూ ఒకే వేదికగా కలుసుకునే కార్యక్రమం నిర్వహిస్తున్న కమిటీని ఆయన అభినందించారు. సమాజ సేవతో పాటు ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా విశ్రాంతి ఉద్యోగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా జీఎం సుధాకర్ రావు ను సంఘం గౌరవ అధ్యక్షుడు సురభి వెంకటేష్ ప్రసాదరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ శంకరయ్య, రాజ సమ్మయ్య, వేగోళపు మల్లయ్య, చేలుకల జవహర్, తోట మొండయ్య, నూనె రాజేశం, పట్నం సత్యనారాయణ, పాముల శేషగిరి, అడిగొప్పుల రాంచెందర్,కొండ సమ్మన్న,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య మంథని**



గురుకులాలను సద్వినియోగించుకోవాలని మంథని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి గురుకులాల, 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ గురుకులాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈలో 9వ తరగతి ప్రవేశానికి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈ లో ఎనిమిదో తరగతి ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అయన పేర్కొన్నారు. విద్యార్థులు ఫిబ్రవరి 1 లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి కులం సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఫోటోలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన ఉంటుందని ఆయన గుర్తు చేశారు. గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన తెలిపారు.

# నూతన సంవత్సరం ఉద్యోగులందరికీ శుభం జరగాలి

## - క్యాలెండర్ ఆవిష్కరించిన జీఎంలు నరేంద్ర, కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**



నూతన సంవత్సరం ఉద్యోగులందరికీ శుభం జరగాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు ఆకాం క్షించారు. సింగరేణి నూతన సంవత్సర-2025 క్యాలెండర్ ను బుధవారం జీ.ఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ క్యాలెండర్లను రామగుండం-3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని వివిధ గనులు, విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అంద జేయబడునని తెలిపారు. సింగరేణి సంస్థలోని వివిధ గనులలో విని యోగిస్తున్న సాంకేతికత, అత్యాధునిక యంత్రాలు, సంస్థ ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమం మొదలగు చిత్రాలతో ఈ క్యాలెండర్ రూపొందించడం జరిగిందని అన్నారు. ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.ఆర్.సీ. రెడ్డి, బి.శ్రీనివాస్, ఫైనాన్స్ ఎజీఎం పోకిరి.శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, డీజీఎం లు కాలేపు.చంద్రశేఖర్, పి.రాజారెడ్డి, బి.వి.సత్య నారాయణ, డిప్యూటి ఎస్టేట్స్ మేనేజర్ కనవేన.ఐలయ్య, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి, ఇతర విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ కేంద్రంగా ఏర్పాటైన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని బుధవారం ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా సురభి వెంకటేష్ ప్రసాద రావు, అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య, ఉపాధ్య క్షులుగా వేగోళపు మల్ల గౌడ్, చెల్కల జవహర్, పద్మనాభన్,జనరల్ సెక్రటరీ పట్నం సత్యనా రాయణ, సెక్రటరీలుగా కళ్యాణం సుధాకర్, తోట మొండయ్య, ఎండి.సలీం, బెందే ధర్మయ్య, పి.జగదీశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా చిట్యాల యాకుబ్, సిహెచ్ శ్రీనివాస్, పాముల శేషగిరి, రహమతుల్లా, పుప్పాల గట్టయ్య, చిందం రామయ్య, చింతమళ్ళ రాజేశం, ట్రెజరర్‌గా



వంగ రాజ సమ్మయ్యలు ఎన్నికయ్యారు. చీఫ్ అడ్వైజర్ గా నలుబాల దామోదర్, నూనె రాజే శం, గజెల్లి వెంకటయ్య, వసంత నాగేశ్వరరావు, ఆడెపు వెంకటేశ్వర్లు, పెర్కారి నాగేశ్వరావు, ఏరియా ఇంచార్జి లుగా ఎండీ. బేగ్, ఆకుల దేవేందర్, బొల్లం నరసయ్య, బైరగోని నారా యణ(కరీంనగర్),ఏం. కిష్టయ్య,ఎన్.సంపత్ రెడ్డి, ఎండీ సర్వర్(హన్మకొండ), సిహెచ్.నరసింహులు (భూపాలపల్లి), పాలేటి ప్రసాద్(కొత్తగూడెం), శేషగిరిరావు (మణుగూరు), సంజీవరావు, మోహనరావు(ఇల్లందు), రహమాతుల్లాహ్, జీ.శంకరయ్య, నూకల మొండయ్య, ఎండీ. తాజుద్దీన్, సిద్ది రాజమల్లు(గోదావరి ఖని), ముల్కల అంజయ్య(8వ కాలనీ), వైద సురేష్, ఎండీ హాజీ పాషా, బెల్లాల శంకర్, కర్రి రాజే శం(పెద్దపల్లి), సిహెచ్.రాజిరెడ్డి,కే.మహేందర్, టీ.సాయిలు(సుల్తానాబాద్), వై.సీతారాములు, ఎన్.బాబురావు(ఖమ్మం), పుట్ట లింగయ్య, దుస్సా సారయ్య(మంథని),ఎండీ.అబిద్, కోట రాములు(ఆదిలాబాద్ ), డి ఆర్ కే ఆచార్యులు, యాదవేందర్ రావు, ఎండీ.నజీర్(ఆంధ్రప్రదేశ్), కే.రాధాకృష్ణ(కేరళ)ను నియమించారు.

# రైతు కళ్ళల్లో ఆనందమే కాంగ్రెస్ ధ్యేయం

### - ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దు - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామ శివారులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ధాన్యంలో కొనుగోలు సమయంలో ఎటువంటి కోత లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని, దళారుల చేతుల్లో మోసపోవద్దని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిష్టాత్మకంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణను చేపడుతుందని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కొందరు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండకుండా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిల్లర్లతో మాట్లాడి మద్దతు ధరకు ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయించే భాధ్యత తనదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావర ణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాస ంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని, 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమా నికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని రాజ్ ఠాకూర్ చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య సంఘం నిర్వాహకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సింగరేణికి కేంద్ర ప్రభుత్వ స్పెషల్ క్యాంపెన్ 4.0 పురస్కార్ అవార్డు

### -కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న సీఎండీ ఎన్. బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను పరిశుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పెషల్ క్యాంపెన్ 4.Oలో ఎక్కువ ప్రాంతాలను పరిశుభ్ర పరిచిన (మ్యాగ్జిమమ్ నెంబర్ ఆఫ్ సైట్స్ క్లీన్డ్) విభాగంలో అవార్డు వరించింది. ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చింతన్ శివిర్ లో భాగంగా మంగళవారం రాత్రి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్. బలరాం ఈ అవార్డును స్వీకరించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ



శాఖ పరిధిలోని కోలిండియా, అనుబంధ సంస్థలు, నైవేలీ లిగ్నైట్ సంస్థల్లో గత ఏడాది అక్టోబర్ 2వ తేదీ నుంచి అక్టోబర్ 31వ తేదీ వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0 పేరిట స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 చోట్ల పరిసరాలను పరిశుభ్రం చేయడాన్ని స్వీయ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. అయితే 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం విశేషం. ఈ నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను శుభ్ర పరిచిన విభాగంలో ఈ పురస్కారం లభించింది. సింగరేణి చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమానికి గుర్తింపు లభించడం పై సంస్థ సీఎండీ ఎన్.బలరాం మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలకు బొగ్గు ఎంత అవస రమో ఆరోగ్య భారతావనికి పరిశుభ్రత అంతే అవసరమన్నారు. సింగరేణి పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శులు రూపేందర్ బ్రార్, విస్మితా తేజ్, సింగరేణి జీఎం బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మంథని డివిజన్ స్థాయి శ్రీపాద క్రికెట్ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ సింగరేణి రాణీ రుద్రమ స్టేడియంలో ఈ నెల 10న ఉదయం 10 గంటలకు మంథని డివిజన్ స్థాయి శ్రీపాద కప్ క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజర్లు అంజి, మాదాసు శ్రీను, గాజు రఘుపతి, చందు, దాసరి శివ, సందీప్, రొడ్డ నరేందర్ ఒక ప్రకట నలో తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారం భోత్సవానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు హాజరు కానున్నారు. దీనికి ఫీజు రూ.1000/- చెల్లించాలి. ప్రతి విజేత జట్టుకు రూ.30 వేల,రన్నర్ జట్టుకు రూ.15 వేలు అందజేయబడును. కావున ఆసక్తి కల క్రీడాకారులు సెల్ 95813 18029, 9949427298 నంబర్లకు కాల్ చేయాలని కోరారు.



## పలు పేద కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ గ్రామపంచాయతీలో గల అంబేద్కర్ కాలనీ, ఏఈఓ ఆఫీస్ పరిధిలోని ఈదునూరి కొమురమ్మ కుమారుడు సదానందం, కల్వల రాయమల్లమ్మలు ఇటీవల అనారోగ్యాలతో మరణించిన విషయం నక్క శంకరి ద్వారా సమాచారం అందుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ సభ్యులను వారి ఇంటికి పంపి ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యంను సహాయంగా అందజేశారు. తమ ఫౌండేషన్ ద్వారా ప్రతి పేద బాధితుడికి సాయం అందించాలనే లక్ష్యంతోనే మా సంస్థ పనిచేస్తుం దని ఈ సందర్భంగా వెంకటస్వామి తెలియజేశారు. అలాగే వారి కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకుని అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి అరవింద్, కన్నూరి నగేష్, చెన్నోజు చంద్రశేఖర్ ఆరెల్లి పీరయ్య, కుక్క ప్రసాద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా దండోరా ఉద్యమం కొనసాగిస్తాం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా దండోరా ఉద్యమం కొనసాగి స్తామని ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇన్చార్జి అంబా ల నరేష్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాలకు కొండంత అండగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా ధర్మాసనం ఇచ్చిన తీర్పు అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య కమిషన్ తొందరగా ప్రభుత్వానికి నివేదికన అందజేసి ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయా లని డిమాండ్ చేశారు. అందులో జాప్యం జరగకుండా ముందుకు సాగా లని ఫిబ్రవరి 7న జరగనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని, ఈ సందర్భంగా నరేష్ పిలుపునిచ్చారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించ డం జరుగుతుందని నిర్వాహకులు ప్రోగ్రామ్ ఇన్చార్జి డాక్టర్ మేకల శరణ్య మారుతి యాదవ్, బహుమతి ప్రదాత మాజీ జడ్పీటీసీ గంట వెంకటర మణా రెడ్డి, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి తెలిపారు. వివేకానందుని జయంతి సందర్భంగా నిర్వ హించే ప్రపంచ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లల్లో పెద్దల పట్ల గౌరవాన్ని దేశభక్తిని పెంపొందించుటకు భవిష్యత్ వారు వేసే బాటిల్ సన్మార్గంలో నడవాలని ఉద్దేశంతో ఆన్లైన్ చిత్రలేఖనం పోటీలు నిర్వహించ డం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క పోటీలను ఐదు సంవత్సరాల నుండి 16 సంవత్సరాలు గల మీ పిల్లలచే స్వామి వివేకానందుని జీవిత చరిత్ర పై డ్రైవ్ వేయించి దాని ఫోటో తీసి ఫోటోతో పాటు తమ వివరాలు, పేరు, వయస్సు, తరగతి, పాఠశాల, పేరు,ఫోన్ నెంబరు, గ్రామం వివరాల ను 9014255745 నెంబర్ కు వాట్సాప్ చేయగలరు. ఈ నెల 10వ తేదీన చివరి 6.00 గంటల వరకు లోపల అందజేయాలి. గెలుపొందిన వారికి బహుమతులు అందజేయబడును.

## లక్ష డప్పుల మహా కళ విజయవంతం చేద్దాం

### - మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కుక్క రవి

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పుల మహా కళ ను విజయవంతం చేయాలని కమాన్ పూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కుక్క రవి పిలుపుని చ్చారు. ఈ మేరకు ఆయన జూలపల్లి ఎమ్మార్పీఎస్ కమిటీని ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు వేయి గొంతులు లక్ష డప్పులు మహా కళ నిర్వాహక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏపూరి సోమన్న నేతృత్వంలో జరిగే ఫిబ్రవరి 7 వ తేదీన జరిగే వేయి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన విజయవంతం చేయాలనీ రవి కోరారు.కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ కమిటీ రవి ప్రకటించారు. అధ్యక్షుడు కాదాసి మదనయ్య, ఉపాధ్యక్షులు ఇరుగురాల వెంకటి, ఇరుగురాల మధునయ్య, ప్రధాన కార్య దర్శి రేణిగుంట్ల శంకర్, సహాయ కార్యదర్శి ఇరుగురాల నారాయణ, ప్రచా ర కార్యదర్శి ఇరుగురాల సుధాకర్, కోశాధికారి ఇరుగురాల రాజుతో పాటు కార్యవర్గ సభ్యులు ఇరుగురాల ఓదెలు, ఇరుగురాల రాయపోషం, ఇరుగు రాల మారుతి,ఇరుగు రాళ్ల చంద్రయ్య, వెయ్యి గొంతులు లక్ష డప్పులు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు, పులిపాక బానయ్యలను నియమించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రోడ్డు ప్రమాదాల నివార ణపై బుధవారం పెద్దపల్లి రోడ్డు రావాణా శాఖ అధికారులు వాహనదా రులకు అవగాహణ కల్పిం చారు. పెద్దపల్లిలో డిజిటల్ స్క్రీన్ వాహనం ద్వారా రోడ్డు భద్రత నిబంధనలపై వివరించారు. ప్రమాదాలకు కారణాలను దృష్యాల ద్వారా ఆవాహన కల్పించారు. రోడ్డు భద్రత నిబంధనలు వాహన దారులు తప్పనిసరిగా పాటించాలని పెద్దపల్లి ఇంచార్జి డిటిఓ ఎస్ కె మసూద్ అలీ, ఎంవీఐ స్వప్న, ఏఎంవిఐ మధు పిలుపునిచ్చారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహణ కల్పించారు. వాహనాలకు అన్ని దృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వాహనదారులు, రావాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.